# పసిపిల్లలు మరియు పిల్లల కంటి చూపును ప్రేరేపించే క్రియాకలాపాలు

## తల్లిదండ్రులు, సంరక్షకుల మార్గదర్శిని

డా॥ అమర్ జ్యోతి పర్షా

కు॥ కే.ఆర్.నవ్వి

జాతీయ మానసిక వికలాంగుల సంస్థ

(సామాజిక న్యాయ మరియు అధికారిత మంత్రాలయము, భారత ప్రభుత్వము)

మనోవికాస్‌నగర్, సికింద్రాబాద్ - 500 009. ఆంధ్రప్రదేశ్, భారతదేశము.

తంతి : మనోవికాస్ దూరవాణి : 040-27751741 ఫ్యాక్స్ : 040-27750198

ఇ-మేల్ :hyd1_nimhldhk@sancharnet.in వెబ్‌సైట్ :www.nimhindia.org

పసిపిల్లలు మరియు పిల్లల కంటి చూపును ప్రేరేపించే క్రియాకలాపాలు

రచయితలు : డా ॥అమర్ జ్యోతి పర్షా
కు॥ కే.ఆర్.నవ్వి

కాపీ హక్కులు © 2004
జాతీయ మానసిక వికలాంగుల సంస్థ
సికింద్రాబాద్ - 500 009

సర్వహక్కులు సురక్షితం

ISBN 81 89001 03 5

రూపకల్పన : రమణ చేపూరి, రమేష్ చేపూరి, రాధాస్వామి, సికింద్రాబాద్ - 500 003 ఫోన్ : 040 - 55762484
ముద్రణ : శ్రీ రమణా ప్రాసెస్ ప్రై.లిమిటెడ్. సికింద్రాబాద్. 500 003 ఫోన్ : 040 - 27811750

डॉ. एल. गोविन्द राव
निदेशक
Dr. L. GOVINDA RAO
Director

राष्ट्रीय मानसिक विकलांग संस्थान
(सामाजिक न्याय और अधिकारिता मंत्रालय, भारत सरकार)
NATIONAL INSTITUTE FOR THE MENTALLY HANDICAPPED
(Ministry of Social Justice and Empowerment, Government of India)

# ముందుమాట

"దృష్టిలోపం ఉన్న శిశువులు, పిల్లల కోసమై ప్రేరణాత్మక చర్యల అభివృద్ధి" అనే పేరుతో ఉన్న ప్రాజెక్టు ఫలితంగా ఈ పుస్తకం రూపుదిద్దుకున్నది. ప్రతి సంవత్సరం దృష్టిలోపంతో జన్మించే బాలలు 6 లక్షల వరకూ ఉంటారని వారిలో సుమారు 80% మంది పిల్లల్లో క్షీణదశలో దృష్టిసామర్థ్యం ఉంటుందని అధ్యయనం ద్వారా తెలుస్తోంది.

దైనందిన జీవితం గడపడానికై పర్యావరణకి సంబంధించి కావల్సిన నైపుణ్యం నేర్చుకోడానికి, సంపాదించడానికి అవసరమైన వివిధ రకాలైన సమాచారాన్ని మనకు ఈ దృష్టిగత విధానం (విజువల్ సిస్టమ్) అందిస్తుంది. మెదడు వృద్ధి పొందడానికి కళ్ళు ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ఎందుకంటే మెదడు సక్రమంగా పెరుగుతూ, ఉంటే కళ్ళు గూడా దానితో సమాంతరంగా వృద్ధి చెందుతాయి. కంటి చూపుకు సంబంధించిన ప్రారంభదశలోని లోపాల్ని గుర్తించి, సరియైన సమయంలో మధ్యవర్తిత్వ చర్యల్ని చేపట్టడంవల్ల పిల్లవాడి శేషజీవితంలో దృష్టిని అర్థవంతంగా ఉపయోగించుకోవడంలో ఇది చాలా సహాయపడుతుంది. పిల్లవాని సమగ్ర అభివృద్ధి విషయంలో ఎంతో దోహదపడుతుంది. ఇందువల్ల, దృష్టికి సంబంధించిన నైపుణ్యం పొందే విషయంలో ఏ విధమైన జాప్యం చేసినా అది ఇతర ఫలితాలు సాధించే విషయంలో కూడా జాప్యం చేసినట్టే అవుతుంది. కాబట్టి ప్రారంభదశలోని దృష్టికి సంబంధించిన ప్రేరణపై శ్రద్ధ చూపించి, కంటి చూపు లోపాల్ని వీలైనంతగా తగ్గిస్తే అది ఆ బాలుడికి సహాయం చేసినట్టువుతుంది.

పిల్లలందరిలోనూ ప్రత్యేకత ఏదో ఒకటి ఉంటుంది. ప్రతి పిల్లవాడూ ప్రకృతి దత్తమైన బహుమతులలో జన్మిస్తాడు. ఇటువంటి పిల్లల ప్రత్యేక అవసరాల్ని తీర్చడం కోసమని తల్లిదండ్రులు, సంరక్షకులు మరియు ఇతర వృత్తిదారులూ పనిచేస్తున్నందున, ఈ సామర్థ్యాలను తీవ్రతరం చేసే నైతిక బాధ్యత మనందరిమీదా ఉంది. పిల్లల్లోని దృష్టిలోపాన్ని సరిచేయడం కోసమని, ఇంటిదగ్గరే సంరక్షకులు చేపట్టే కొన్ని చర్యలు ఈ పుస్తకంలో వివరించబడ్డాయి. భారతదేశంలోని గ్రామాల్లో నివసించేవారిని దృష్టిలో పెట్టుకుని ఈ పుస్తకం, ఎన్నో దృష్టాంతాల్ని ఇవ్వడమే కాకుండా క్రమబద్ధంగా ప్రేరణాత్మక చర్యలు చేపట్టే సమాచారం కూడా అందిస్తుంది.

(డా॥ఎల్.గోవిందరావు)

मनोविकास नगर, सिकंदराबाद - 500 009 तार : मनोविकास दूरभाषा : (का) 27759267 (नि) 27757715 फेक्स : 0091 (40) 27758817
Manovikasnagar, Secunderabad - 500 009. Grams : MANOVIKAS Phones : (O) 27759267 (R) 27757715 Fax : 0091 (40) 27758817
E-mail : hyd2_dirnimh@sancharnet.in lan_gra@rediffmail.com Website : nimhindia.org

# ఉపోద్ఘాతం

ఈ పుస్తకం "దృష్టిలోపం ఉన్న శిశువులు, పిల్లల కోసమై ప్రేరణాత్మక చర్యల అభివృద్ధి" అనే ప్రాజెక్టు ఫలితంగా రూపు దిద్దుకున్నది. ప్రతి పిల్లవాడి అభివృద్ధి దశలో అతని జీవతంలోని మొదటిమూడు సంవత్సరాలు ఎంతో క్లిష్టతను సంతరించుకొని ఉంటాయి. శిశువు జీవతకాలంతోని ప్రారంభిక మాసాల్లో అతని పెరుగుదల చాలా వేగంగా ఉంటూ, దాని తర్వాత వచ్చే జీవిత ప్రారంభ సంవత్సరాల్లో జరిగే అభివృద్ధి, అతని భవిష్యత్ వికాసం నిమిత్తం ఎంతో ప్రధానపాత్ర వహిస్తుంది.

సంవేదనాశీలమైన లోపాలున్న పిల్లల విషయంలో ఈ ప్రారంభిక సంవత్సరాలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఇటువంటి పిల్లలపై జరిగిన పరిశోధనల ద్వారా సంవేదనా లోపాల పరిణామాలు అపాయాల్ని వృద్ధి చేయడమే గాక వీటితో బాటుగా మరికొన్ని అప్రధానమైన పరిణామాలు కూడా చోటు చేసుకుంటాయి. ముందుగా ఇటువంటి వ్యాధుల్ని గుర్తించి, మధ్య వర్తిత్వాన్ని సమర్ధించడం వంటి చర్యలు గనక చేపడితే, అవి ఇటువంటి పిల్లల్లో ఎంతో సకారాత్మక అభివృద్ధి పరిణామాల్ని కలిగిస్తాయని పరిశోధనల్లో ఋజువైంది.

చూపు(దృష్టి) అనేది ప్రాథకమికమైన సంవేదనా ప్రణాళిక. ఇది అన్ని సంవేదనాశీలమైన వాటిల్లోకెల్లా ప్రధానమైనది. అభివృద్ధి పరమైన అన్ని రంగాల్లోనూ దృష్టి ఎంతో సహాయపడుతుంది. జ్ఞానసంబంధమైన బౌద్ధిక క్రియే. అన్నిటికన్నా ప్రధానమైనదిగా భావిస్తారు. ఇది నేత్రాలద్వారా జరిగే ఆరంభిక భావకతా పరిణామం అని చెప్పవచ్చును.

గత 25 సం॥ క్రితం వరకూ శిశువు కొంచెం-కొంచెంగా చూడగలదన్న ఒక భావన ఉండేది కాని శిశువు పుట్టిన లగాయితూనే వానిలో దృష్టి ప్రణాళిక పరిపక్వస్థితిలో ఉంటుందని మరియు ప్రసవానంతరం వచ్చే ప్రారంభిక సంవత్రాల్లో ఇది వేగంగా వృద్ధి చెందుతుందని అవగత మైంది.

శిశువులకు, తమ చూపు ఉపయోగించే నిమిత్తం, రోజుల్లో, ప్రోత్సహించే అవకాశాలు ఎన్నోసార్లు వస్తాయి. తమ చుట్టూ ఉన్న ప్రపంచం గమనించడం, తెలుసుకోవడం వాళ్ళకు ఎంతో ఆనందం కలిగిస్తుంది. ప్రపంచంలో చూడ్డానికి ఏయే వస్తువులు, స్థలాలు ఉన్నాయో వాటినన్నిటినీ శిశువులకు చూపించే ఆసక్తిని తల్లి దండ్రులూ, సంరక్షకులూ పెంపొందించుకోవాలి. అలాగే వాళ్ళకి ఆసక్తిని పెంచే వస్తువుల్ని ఇవ్వడం, ఆ వస్తువుల్ని బాగా పరిశీలించదానికై తగినంత వ్యవధికూడా ఇవ్వడం అవసరం. పసిపిల్లల్లో దృష్టికి సంబంధించిన వివిధ నైపుణ్యాలను ఉపయోగించడం కోసమని వాళ్ళకి రకరకాల వస్తువుల్ని, ప్రాంతాల్ని అన్వేషించాలి. ఆ వస్తువుల్ని వారు ఏకాగ్రదృష్టితో చూసేట్టు, పట్టుకున్న వస్తువుల్ని బాగా పరిశీలించేట్టు చెయ్యాలి. అలాగే వాళ్ళు రోజూ చేసే ఇతర పనులతో బాటుగా వీటిపైనా దృష్టి పెట్టేటట్టు చెయ్యాలి.

సాధారణమైన చూపుకు సంబంధించిన ప్రక్రియలో ఏ విధమైన లోపం ఉన్నా దాన్ని ముందుగానే గమనించి తగిన చికిత్స చేయించాలి. శిశువు జన్మించినప్పుడూ, పుట్టిన ఆరు నెలల లోపుగా కూడా కంటిచూపు స్క్రీనింగ్ పరీక్ష చేయించాల్సి ఉంటుంది. ఎందుకంటే చూపునిమిత్తం ప్రమాదకరమైన, చాలా ముఖ్యమైన నిర్ణీత వ్యవధి కాలం కూడా అదే పిల్లవాడు గనుక ఒకవేళ ఈ వయస్సులో, చూపుకి సంబంధిజంచిన నైపుణ్యాలు నేర్చుకోకపోతే, ఇతర విషయాల్లో అభివృద్ధి చెందే విషయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

కొంతమంది పిల్లల్లో క్షీణదశలో ఉన్న చూపు ఉండవచ్చును. మొదట్లోనే గనక దీన్ని గుర్తిస్తే ఈ క్షీణదృష్టిని పెంచి, ఎక్కువగా దాన్ని ఉపయోగించే అవకాశాల్ని పెంచడానికై ఎన్నో మార్గాలు చేపట్టవచ్చును. ఎంత త్వరగా ఈ మధ్యవర్తిత్వం లేక

జోక్యం చేసుకుంటే అంత త్వరగా మీ పిల్లవాడి క్షీణదశలో నున్న దృష్టి సామర్థ్యాన్ని పెంచే అవకాశం మీకు ఉంటుంది. పిల్లవానిలో క్షీణించిన లేక సరిగ్గా లేని చూపును ఏ విధంగా, సరిదిద్ది ఆ బాలునికి సహాయపడవచ్చునో దీనికై ఏ కార్యవిధానాలను, చర్యలనుచేపట్టవలసి ఉందో ఈ పుస్తకంలో వాటన్నిటినీ వివరంగా చర్చించడం జరిగింది. శారీరకంగానూ, మానసికంగానూ కూడానూ తల్లిదండ్రులే పిల్లలకు ఎంతో సన్నిహితంగా ఉంటారు కాబట్టి వారే వాస్తవిక జీవితంలో ఎక్కువ చర్యలు చేపట్టవలసి ఉంటుంది.

ఈ పుస్తకం చదవగానే ఇతర పిల్లలకు నచ్చనవీ, మీ పిల్లవాడికి నచ్చేవీ అయిన పనులేవో మీరే తెలుసుకోగలుగు తారు. మీ పిల్లవాడికి ఇష్టమైవాడు ఏ మాత్రమూ కష్టపడకుండా, తేలికగా చేయగలిగే పనులు కొన్నిటిని మీరు ఎన్నుకోండి. తరువాత ఆ పనుల్ని ఏవిధంగా మీ పిల్లవాడి దైనందిన కార్యకలాపాల్లో చేర్చవచ్చునో, మీరు ప్రత్యేకంగా అప్పుడు అక్కడ ఉండి, మీ సమయాన్ని కేటాయించనక్కరలేకుండానే, వాడితోనే చేయించడం ఎలాగో ఆలోచించండి.

మీ పిల్లవాడి దృష్టి సామర్థ్యాలను మెరుగు పరచడంలో సహాయపడే వస్తువుల్ని, సంపాదించి, తగు క్రియలను చేపట్టడంకోసం, పర్యావరణంలో తగు మార్పు తేవడంకోసం కూడా తల్లిదండ్రులకు కొన్ని సూచనలు ఇవ్వబడ్డాయి.

ఈ పుస్తకంలో అభివృద్ధికి సంబంధించిన దశలు కాకుండా కంటి చూపు మెరుగు పరచడానికి కావలసిన విషయాలనే మేము ఎక్కువగా వివరించాము. ఎందుకంటే అభివృద్ధికి చెందిన ఏ దశలోనైనాసరే, ఒకేసారిగా, దృష్టికి సంబంధించి ఎన్నో అంశాలు మెరుగుపడే అవకాశం ఉంది. మెరుగుపడడం అనేది నిరంతరం జరుగుతుందనే విషయం గుర్తుచేయడంకోసమే మేము ప్రతి ఒక్క అభివృద్ధి (మెరుగుదల) అంశాన్ని విడివిడిగా చూపించాము.

పిల్లల్లో, ఏదశలోనైనా సరే, ఒకేసారిగా, చూపు మెరుగుదలకు సంబంధించిన వివిధ అంశాలు వృద్ధిపొందుతూ ఉంటాయి. కాబట్టి తల్లిదండ్రులు ఏ దశలోనైనా సరే, ఒకటికన్నా ఎక్కువ అధ్యాయాల్లోనుండి క్రియాకలాపాలను ఎన్నుకుంటే అవి లాభకరంగా ఉంటాయన్న విషయం తెలుసుకుంటారు.

'ఉపోద్ఘాతం' శీర్షికలోని మొదటి అధ్యాయంలో మీ పిల్లవాడి దృష్టికి సంబంధించిన లోపం గుర్తించడం కోసమని "పరీక్షలజాబితా" ఒకటి ఇవ్వబడింది. రెండో అధ్యాయంలో అభివృద్ధి (మెరుగుదల)కి సంబంధించిన ఇతర రంగాల్లో "చూపుకు" ఉన్న ప్రాధాన్యత వివరించడం జరిగింది. మూడో అధ్యాయంలో క్రియాకలాపాల నిర్మాణం గురించి వ్రాయడం జరిగింది.

ఈ మూడు అధ్యాయాలను చదవడం మరచి పోవద్దని, అలా మరచిపోతే ఏదైన ప్రధానమైన అంశం గురించి తెలియకుండా పోయే అవకాశం ఉందని మేము పాఠకులకు మనవి చేస్తున్నాము. నాలుగో అధ్యాయంలో, దృష్టిని మెరుగుపరిచే వివిధ సామర్థ్యాలను, శిక్షణ విధానాలను తేలికగా చదివి, అర్థం చేసుకుని పాఠకులు వాటిని అమలుపరచే విధంగా వివరించడం జరిగింది. చివరి అధ్యాయంలో కంటి చూపు లోపంతో బాధపడే పిల్లలకు కొన్ని ఉపాయాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

**'దృష్టి' అనేది నేర్చుకున్న ఒక ప్రక్రియగా గుర్తించడం జరిగింది. ఇందువలన ఈ దృష్టి సామర్థ్యం శిక్షణ పిల్లవాడి బౌద్ధికమైన జ్ఞానాభివృద్ధి విషయంలో దోహదం చేస్తుంది.**

**డా॥ అమర్ జ్యోతి పర్షా**
**కుమారి కే ఆర్. నవీ్**

# విషయ సూచిక


ముందుమాట

ఉపోద్ఘాతం

కృతజ్ఞులు

పుస్తకం గురించి

అధ్యాయం-1 ప్రస్తావన 13

అధ్యాయం-2 అభివృద్ధికి చెందిన వివిధ రంగాల్లో 'చూపు'(దృష్టి) యొక్క ప్రాధాన్యత 17

అధ్యాయం-3 మధ్యవర్తిత్వానికి సంబంధించిన కియాకలాపాలు 23

అధ్యాయం-4 అభివృద్ధి పరమైన క్రియాకలాపాలు 27

యూనిట్ - 1 లక్ష్య బంధనం 29

యూనిట్ - 2 స్థల నిర్ధారణం 35

యూనిట్ - 3 ట్రాకింగ్ (వెదకులాట) 39

యూనిట్ - 4 నేత్ర సంపర్కం 45

యూనిట్ - 5 స్వీయ అవగాహన 51

యూనిట్ - 6 అనుకరణ 57

యూనిట్ - 7 దృష్టి మరల్చుట 61

యూనిట్ - 8 కన్ను-చేయి సమన్వయం 65

యూనిట్ - 9 పర్యావరణం పట్ల అవగాహన 73

అధ్యాయం-5 దృష్టి లోపం ఉన్న పసివాడి కోసం ఆట సామగ్రి ఎంపిక చేసే సందర్భంలో గమనించ దగిన విషయాలు 77

# కృతజ్ఞతలు

డా॥ ఎల్. గోవిందరావు డైరెక్టర్‌గారి నుండి మాకు నిరంతరం అందుతున్న ప్రోత్సాహం, సమర్ధనలకు గాను మేము వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

ఈ పుస్తక రచనలో తమ–తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సహాయం అందించిన వారందరికీ మా కృతజ్ఞతలు ప్రకటిస్తున్నాము.

ఎవరికారణంగానైతే ఈపుస్తకం వ్రాయడం జరిగిందో, ఆ పిల్లలందరికీ, వారి తల్లిదండ్రులకూ మా కృతజ్ఞతలు.

ఈ పుస్తకం రాయడానికి సహచరులైన ఎందరితోనో మేము ఫలవంతమైన చర్యలు, వ్యాఖ్యలు చేయడం జరిగింది. వారందరికీ మా కృతజ్ఞతలు.


మాకు హృదయపూర్వకమైన సహాయ సహకారాలందించిన విభిన్న సంస్థల ఉద్యోగులందరికీ కూడా మేము మా ధన్యవాదాలు అర్పిస్తున్నాము. వీరందరూ తమ అమూల్యమైన వ్యాఖ్యలు అందించి, ఈ పుస్తకాన్ని ఎంతో ప్రయోజనకరంగా చేయడంలో తోడ్పడ్డారు.

జాతీయ మానసిక వికలాంగులసంస్థ, పరిపాలనా విభాగానికి చెందిన ఉద్యోగుల బృందం అంతటికీ కూడా సమయానికి వారు మాకందించిన సహాయానికిగాను, కృతజ్ఞతలు ప్రకటిస్తున్నాం.

జీవంతమైన ఉదాహరణలు, బొమ్మలు అందించి, ఈ పుస్తక ముద్రణ ప్రచురణలలో తమ సహకారం అందించిన శ్రీ రమణ ప్రాసెస్ వారికి, చేపూరి సోదరులకు మా ప్రత్యేక కృతజ్ఞతలు.

**డా॥ అమర్ జ్యోతి పర్సా**

**కుమారి ఎన్.ఆర్.నవ్వీ**




# ఈ పుస్తకం గురించి

దృష్టి అనేది మన చుట్టూ ఉన్న పర్యావరణానికి సంబంధించిన సమాచారం అందించే భావుకతాపరమైన రూపాత్మకత అని చెప్పవచ్చును. చిన్నపిల్లలు చుట్టూ ఉన్న పరిసరాల్ని చూడడం, అర్థంచేసుకోడం మరియు అన్వేషించడం కోసమని, తమ దృష్టిని ఉపయోగించడం చూస్తే మనకు ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. చిన్న పిల్లవాడు తమవంక చూసి చిరునవ్వులు చిందించగానే తల్లిదండ్రులు ఎంతో మురిసిపోతారు. వారు ఆనందసాగరంలో మునకలు వేస్తారు. అంతులేని సంతోషం వారికి కలుగుతుంది. కాని పిల్లవాడు తన చూపును వారి చూపులతో కలపలేని స్థితిలో ఉన్నప్పుడో, వారి నవ్వుకు జవాబుగా నవ్వలేనప్పుడో తమ పిల్లవానికి ఏదైనా కంటి చూపుకి సంబంధించిన సమస్య ఏమైనా ఉందా అనే సందేహం వారికి కలుగుతుంది. తమ పిల్లవాడికి కంటి చూపు సమస్య ఏదో ఉందనే నిజం తెలుసుకున్న తల్లిదండ్రుల్లో చాలామంది ఆ సమస్యకు ఇక పరిష్కారం లేదనే అనుకుంటారు. అలాంటివారిలో కూడా ఎక్కువమంది వృత్తిపరమైన నైపుణ్యము లేనివారి సహాయాన్ని ఆశ్రయిస్తారు. కంటిచూపు అనేది నేర్చుకున్న వ్యవహారం అవడంవల్లనూ, దృష్టి పరిపక్వతలో జాప్యం జరగగానే, పర్యావరణ నుండి లభించే క్రియాశీలమైన ప్రేరణ, అతడి అనుక్రియలను సరిదిద్దడంలో చాలాముఖ్యమైన పాత్ర వహిస్తుంది. కాబట్టి, పిల్లవాడి దృష్టి సామర్థ్యం మెరుగుపరచడంలో తల్లిదండ్రులు ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంటుంది. కంటిచూపుసమస్యతో బాధపడే పిల్లల తల్లిదండ్రుల సహాయం నిమిత్తం ఈ పుస్తకం రాయడం జరిగింది.

కంటిచూపు యొక్క మెరుగుదల అనేది ఒక ప్రత్యేకమైన క్రమ పద్ధతిలో జరుగుతుంది. కంటిచూపు మెరుగుపడడానికి సంబంధించిన ఆ ప్రత్యేకభాగం అభివృద్ధిని మెరుగుపరచే నిమిత్తం చేపట్టే వివిధ అంశాలు, క్రియాకలాపాల గురించి ఈ పుస్తకం పాఠకులకు అవగాహన కల్పిస్తుంది. తల్లిదండ్రులు, సంరక్షకులు తమ ఇంటిదగ్గరే పిల్లవాడి కంటిచూపు సామర్థ్యం పరీక్షించడానికై ఉపయోగపడే ఒక 'పరీక్షల జాబతా' ను, ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది.

ఈ పుస్తకంలో ఐదు అధ్యాయాలున్నాయి. మొదటి అధ్యాయంలో సాధారణ కంటిచూపు అభివృద్ధి పాత్ర ఉంది. రెండో అధ్యాయంలో దృష్టి వికాసం అనేది ఏ విధంగా మోటారు, సామాజిక, సంజ్ఞానాత్మక, మాట, భాష, ఆటల వంటి ఇతర అభివృద్ధికి సంబంధించిన రంగాలను ప్రభావితం చేస్తుందో వివరించడం జరిగింది. తల్లిదండ్రులు, సంరక్షకులద్వారా మధ్యవర్తిత్వం నెరపడం కోసమని చేపట్టవలసిన ప్రారంభిక చర్యలేమిటో మూడో అధ్యాయంలో చెప్పడం జరిగింది. నాలుగో అధ్యాయంలో 9 యూనిట్లు ఉన్నాయి. ఈ 9 యూనిట్లలోని ప్రతి ఒక యూనిట్‌లోనూ ఒక్కొక్క విధమైన దృష్టి మెరుగుదల సామర్థ్యం గురించి వ్రాయబడింది. ప్రతి యూనిట్‌లో కూడా ఈ క్రింది అంశాలున్నాయి:

ముందుమాట, ప్రత్యేక దృష్టి సామర్థ్య వికాసం యొక్క ప్రాధాన్యత, ఆ ప్రత్యేక దృష్టి సామర్థ్య వికాసంలో అభివృద్ధి చేయగలిగే క్రియాకలాపాలు మొ॥ ఈ క్రియాకలాపాలు - 0-3 సం॥ వయస్సున్న, ఆ కంటిచూపు తక్కువగా ఉన్నదా లేదా, కంటి చూపు మెరుగు పడడానికై జాప్యం జరిగిన పిల్లల విషయంలో - చాలా ఉపయోగపడతాయి. ఏమైనా, జాప్యానికి సంబంధించిన పరిస్థితులు మరియు దృష్టిలోపం, ఈ రెండూ ఒకేసారిగా గనక ఏర్పడితే, కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టవలసి ఉంటుంది. వీటి నిమిత్తం మీరు ప్రత్యేక వృత్తిదారుల్తో లేక మధ్యవర్తిత్వ నిర్వహణా నిపుణులతో సంప్రదించవలసి ఉంటుంది. ఐదవ అధ్యాయంలో దృష్టిలోపం ఉన్న పిల్లల కోసమై తయారు చేయబడిన క్రీడాసామగ్రి ఎంపిక చేయడానికై అవసరమయ్యే మౌలిక సిద్ధాంతాలు కొన్ని పొందుపరచడం జరిగింది.

**ఈ పుస్తకాన్ని వాడకందారు స్నేహ పూర్వక పద్ధతి ఆధారంగా రూప కల్పన చేయడం జరిగింది :**

- దీనిలో అక్షరాస్యులు, నిరక్షరాస్యులూ, రెండు వర్గాలకూ చెందిన తల్లిదండ్రులకు తేలికగా బోధపడే తగినన్ని ఉదాహరణలు ఉన్నాయి.
- స్పష్టమైన, సరళమైన భాషను ప్రయోగించడం జరిగింది.
- తల్లిదండ్రుల ద్వారా చేపట్టబడే తగినన్ని క్రియాకలాపాలను - రోజూవారీ పనులు నిర్వహించే సందర్భంలోనే అమలు పరచడానికి వీలుగా - సూచించడం జరిగింది.
- ఇందులో వివరించిన క్రియాకలాపాలు, ఉదాహరణలు గ్రామ ప్రజల సాంస్కృతిక మరియు పరంపరగా వస్తున్న పద్ధతులతో సరిపోయే విధంగా ఉండేట్టు చూడడం జరిగింది.
- సూచించిన క్రియాకలాపాలు(చర్యలు) వృద్ధిక్రమంలో ఉన్నాయి.

**ఈ పుస్తకాన్ని ఈ క్రిందివారు ఉపయోగించవచ్చును.**

- కంటిచూపు సమస్యతో బాధపడే పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు.
- ఆరంభిక మధ్యవర్తిత్వ విధానం మరియు చికిత్సల ఏర్పాట్లలో పసిపిల్లలు మరియు పిల్లలకు సంబంధించిన పనులు నిర్వర్తించే వృత్తిదారులు లేక వృత్తికి సంబంధంగల ఉద్యోగులు.
- సాముదాయిక స్థాయికి చెందిన కార్యకర్తలకు, తల్లిదండ్రులకు శిక్షణనిచ్చే వృత్తి చేపట్టినవారు.

పుస్తకం మొత్తంలోనూ - 'పిల్లవాడు' అంటే, బాబు మరియు పాప - ఇద్దరికీ సంబంధించే విధంగా సంబోధించడం జరిగింది. చాలాచోట్ల 'మీరు' అంటే తల్లిదండ్రులు లేక సంరక్షకులుగా భావించవలసి ఉంటుంది. క్రియాకలాపాలు ప్రారంభించడానికి ముందు, (ఏవైనా చర్యలు చేపట్టడానికి ముందు) దృష్టి పునరావాస ప్రత్యేక నైపుణ్యం కలవారైన నేత్ర చికిత్సకులను తప్పక సంప్రదించవలసిందిగా తల్లిదండ్రులకు సూచించడమైనది. ఎందుకంటే కొంతమంది పిల్లల్లో కనపడే ఇతర తత్సంబధమైన వికలాంగ రుగ్మతలు ఉన్నా లేక దృష్టి ప్రేరణ విషయంలో సంవేదనాశీలురైనా(సెన్సిటివ్) వారి విషయంలో, మరోవిధమైన క్రియాకలాపాలు చేపట్టే అవసరం ఉంటుంది.

అధ్యాయం
1

# ప్రస్తావన

మనం కంటిచూపు ద్వారా పొందే సూచనల ఆధారంగా పనులు చేస్తూఉన్నా, చాలా తక్కువ సందర్భాల్లో చూసే ప్రక్రియకి ప్రాధాన్యత ఇస్తూ ఉంటాము. దృష్టి మరియు వినికిడి– ఈ రెండింటికి సంబంధించిన ఇంద్రియాలైన కన్ను, చెవులను బాహ్యేంద్రియాలని అంటారు. ఎందుకంటే రుచి, స్పర్శ అనేవి మన శరీర స్పర్శకు లోబడి ఉన్న అంతరేంద్రియాలైతే కంటిచూపు, వినికిడి అనేవి శరీరానికి దూరంగా ఉండే వస్తువులకు సంబంధించిన దృశ్య, శ్రవణ సూచనల్ని మనకి అందిస్తాయి.

దృష్టి(కంటిచూపు) అనేది ఈ క్రిందివాటి విషయంలో సహాయ పడుతుంది:

- మన చుట్టూ ఉన్న పర్యావరణంలో ఉండి సహాయపడే వాటితో బాటుగా ప్రమాదకరమైన అంశాలపట్ల మనల్ని అప్రమత్తం చేస్తుంది.
- వస్తువుల్ని, విషయాల్ని పరిశీలిస్తూ నేర్చుకోవడానికి;
- మన పర్యావరణంలో స్వేచ్ఛగా తిరుగడానికి;
- ధ్వని వెలువడే మూలస్థానము వెదకి తెలుసుకోడానికి;
- పదార్థాలను చేరడానికి
- వస్తువుల ఆకారం, రంగు, చర్యలను జోడించడానికి

కంటిచూపు అనేది అన్ని ఇంద్రియాల్లోకెల్లా ప్రధానమైనది. కంటిచూపు ద్వారా మనం గ్రహించే సమాచార వైవిధ్యం సాటిలేనిది. అభివృద్ధికి సంబంధించిన ప్రతి రంగం లోనూ స్వతంత్రంగా పని చేయడానికి మరియు ఎక్కువ పనులు చక్కబెట్టడానికీ దృష్టిని ఉపయోగించే సామర్థ్యం చాలా ప్రాధాన్యత కలిగి ఉంటుంది. – వస్తువుల్ని పట్టుకోవడం, వాటివంక చూడడం సంరక్షకులను చూచి చిరునవ్వు నవ్వడం, ఆటవస్తువుల్తో ఆడుకోవడం, దాచివుంచిన ఆట బొమ్మల్ని, వస్తువుల్ని వెదకటం, తోటి పిల్లలతో ఆటలాడటం వంటివి – కంటిచూపులోపంవల్ల ప్రభావితం అవుతాయి. దృష్టి అనేది నిరంతరం, క్రమబద్ధంగా, కొనసాగే ప్రక్రియ. అయితే మిగతా సంవేదనాశీలమైన ఇంద్రియ వ్యాపారాలు, ప్రేరణలు క్షణికమై, ఊహకు అందనివై ఉంటాయి. కంటిచూపు మిగతా ఇంద్రియవ్యాపారాలన్నిటికీ గురువులా పనిచేస్తుంది.

పిల్లవాడు పుట్టగానే అతడిలో కంటిచూపు శక్తి చాలా పరిమితంగా ఉంటుంది. నిజానికి పిండం ఏర్పడే సమయంలో అన్నిటికంటే ముందుగా నిర్మాణం జరిగే ఇంద్రియం ఇదే అయినా జన్మించే సమయానికి అన్నిటికన్నా తక్కువగా వృద్ధి చెందిన ఇంద్రియం ఇదేనని చెప్పవచ్చును.

కంటిచూపు సామర్థ్య వికాసం అనేది ఒక క్రమబద్ధమైన ప్రక్రియ. పుట్టిన సమయంలో కంటి చూపుకు సంబంధించిన వ్యవహారాలన్నీ ప్రాథమికంగా పరావర్తన లక్షణాలతో ఉంటాయి. మరియు పసివాడి చూపు ప్రౌఢవ్యక్తి చూపులాగా తీక్షణంగా ఉండదు. సాధారణ దృష్టి వికాసం చెందడానికి శారీరక, దైహిక ప్రక్రియలు చాలా అవసరం. ఈ విధానాలు, ఆరంభ దృష్టి అనుభవాలు మరియు వాటితో బాటే నేత్రనాడుల పరిపక్వతపై ఆధారపడి ఉంటాయి.

చూపు అనేది నేర్చుకున్న ప్రక్రియ. అది దేన్ని చూస్తుందో దానికో అర్థం కలిపిస్తుంది. మొదట్లో బాలుడు తేలికపాటి ప్రేరకవస్తువులపై చూపు నిలిపే సామర్థ్యం కలిగి ఉంటాడు. తరువాత అతడు వెలుతురును అనుసరించడం నేర్చుకొంటాడు. ప్రారంభ జీవితంలో అతడు తన తల్లిని చూస్తున్నట్లుగా అనిపించినా, వాస్తవం ఏమిటంటే 3 నెలల వయసు వచ్చిన తర్వాతే ముఖాల్ని గుర్తుపట్టే సామర్థ్యం అతనిలో ఏర్పడుతుంది.

ఈ ప్రారంభ సామర్థ్యమే పరిపక్వత చెందిన దృష్టి సామర్థ్యంగా వికాసం పొంది, అంటే చూపువెళ్ళిన చోట దృష్టి నిలపడం, అమ్మా నాన్నల ముఖాల ఆకృతులను లేదా హావభావాలను అనుకరించడం, ఆటబొమ్మలతో ఆడడం వంటి చర్యల ప్రగతికి ఆధారంగా మారుతుంది.

చూసే శక్తిలో లోపంయొక్క సహ సంబంధం ఈ క్రింది వాటితో ఉంటుంది.

- పర్యావరణంతో మమేకం కావడంలో లోపం, ఆటబొమ్మలతో ఆడతాడు మరియు సమాన స్థాయి వారితో పరస్పర ప్రక్రియా విధానం ప్రారంభిస్తాడు.
- శారీరికంగానూ, సామాజికంగానూ విడిగా ఉండే లక్షణం.
- ఆత్మగౌరవం పెంచుకునే విషయంలో నిరాసక్తత.
- మితంగా మాట్లాడడం, సామాజిక సామర్థ్యాల్లో లోట్లు.
- దైన్యత (చింతిస్తూ ఉండే స్వభావం)
- మరొకరిద్వారా అదుపు చేయ బడడం, తక్కువగా విశ్రాంతి తీసుకోవడం, సాహసాలు చేసే విషయంలో తక్కువగా ఉత్సాహం చూపించడం.
- అనుభవం, పర్యావరణలకు చెందినవి లేకుండాపోవడం.

మీ పిల్లవాడి దృష్టి(కంటిచూపు) సామర్థ్యాన్ని పరీక్షించడానికై క్రింద వివరించిన చార్టును ఉపయోగించండి. ఇది పిల్లవాడి వయస్సును బట్టి, అతని దృష్టి సామర్థ్యాన్ని తెలియచేస్తుంది.

| ఏరియా(క్షేత్రం) | వ.నెం | అంశం | వయస్సు |
|---|---|---|---|
| లక్ష్య బంధనం | 1 | వెలుతురు వైపు కన్నార్పకుండా చూస్తాడు | 1వ నెల |
| లక్ష్య బంధనం | 2 | మనుషులపైన తాత్కాలికంగా దృష్టి నిలుపుతాడు | 1వ నెల |
| ట్రాకింగ్(వెదుకులాట) | 3 | నడిచే వ్యక్తి వెనకాలే చూపు తిప్పుతారు | 2వ నెల |
| చోటును నిర్ధారించుకోవడం | 4 | శబ్దం పుట్టే చోటు వైపు చూడడం | 2వ నెల |
| చోటును నిర్ధారించుకోవడం | 5 | వెలుతురు వైపు దృష్టి నిలుపుతాడు | 2వ నెల |
| ట్రాకింగ్(వెదుకులాట) | 6 | వెలుతురును వెనకాముందూ చేయడం | 2వ నెల |
| చూపుతో చూపు కలపడం | 7 | మనుషుల ముఖాలు చూసి చిరునవ్వు నవ్వడం (సామాజికమైన చిరునవ్వు) | 3వ నెల |
| తన పట్ల అవగాహన కలగడం | 8 | తన చేతులను చూస్తాడు | 3వ నెల |
| వెదుకులాట | 9 | వెలుతురును నిలువుగా చూస్తాడు | 3వ నెల |
| ఈ హెచ్ సి* | 10 | చేరే ప్రయత్నం | 4వ నెల |
| ఈ హెచ్ సి* | 11 | నోటివైపు చూపు నిలుపుతాడు. లక్ష్యాలు నిర్దేశించుకుంటాడు | 4వ నెల |
| వెదుకులాట | 12 | వెలుతురును అడ్డంగానూ, నిలువుగానూ వృత్తాకారంలో గమనించి, దారివెంట చూపులు కదుపుతాడు | 4వ నెల |
| ఈ హెచ్ సి* | 13 | కనబడే లక్ష్యాలవరకూ నిరాటంకంగా చేరి వాటిని పట్టుకుంటాడు | 5వ నెల |
| పర్యావరణ పట్ల అవగాహన | 14 | పూసలవంటి చిన్న వస్తువుల్ని చూస్తాడు | 5వ నెల |
| చూపు మరల్చడం | 15 | ఒక వస్తువునుండి మరోవస్తువు పైకి చూపు మరల్చగలుగుతాడు | 6వ నెల |
| పరిసరాలపట్ల అవగాహన | 16 | 6 అడుగుల దూరంలోనే ఒకే విధంగా ఉండే ముఖాల్ని గుర్తించగలగుతాడు. | 6వ నెల |
| తనపట్ల అవగాహన | 17 | అద్దంలో తన ప్రతిబింబం చూసి నవ్వుతాడు | 6వ నెల |

| ఏరియా(క్షేత్రం) | వ.నెం | అంశం | వయస్సు |
|---|---|---|---|
| ఈ హెచ్ సి* | 18 | వస్తువుల్ని ఈ చేతిలోంచి ఆ చేతిలోకి మారుస్తాడు | 6వ నెల |
| ఈ హెచ్ సి* | 19 | నేలమీదనుండి పూసల్లాంటి వస్తువుల్ని పైకి తీయగలుగుతాడు | 7వ నెల |
| ఈ హెచ్ సి* | 20 | వస్తువుల్ని చేతుల్లోకి తీసుకుని వివరాలకోసం చూస్తాడు | 7వ నెల |
| కళ్ళు కలపడం | 21 | అమ్మమొహంలో కోపం, ఆనందం మొ॥ భావాల పట్ల ప్రతిక్రియ వ్యక్తం చేస్తాడు | 8వ నెల |
| ఈ హెచ్ సి* | 22 | వ్రాసినప్పుడు ఆసక్తి చూపిస్తాడు | 8వ నెల |
| అనుకరణ | 23 | ఇతరుల నవ్వు, కోపం వంటి భావాల్ని అనుకరిస్తాడు | 9వ నెల |
| పరిసరాల పట్ల అవగాహన | 24 | ఫర్నిచర్ క్రింద పడివున్న బొమ్మల్ని వెదుకుతాడు | 10వ నెల |
| ఈ హెచ్ సి* | 25 | ఆజ్ఞాపించగానే క్యూబ్‌లను కప్పులో పెట్టగలుగుతాడు | 10వ నెల |
| ఈ హెచ్ సి | 26 | కాగితం ముక్కలు, ధాన్యం గింజలు వంటి చిన్న చిన్న వస్తువుల్ని ఏరి పట్టుకోవడంలో ఆసక్తి చూపిస్తాడు | 11వ నెల |
| అనుకరణ | 27 | బై-బై, గుడ్ మార్నింగ్ వంటి చేష్టలను అనుకరిస్తాడు | 11వ నెల |
| ఈ హెచ్ సి* | 28 | వస్తువుల్ని ఒకచేతిలో నుండి మరో చేతిలోకి వెదుకులాట (ట్రాకింగ్) మార్చినప్పుడు ఒకవైపు నుండి మరో వైపుకు చూస్తాడు | 12వ నెల |
| చూపు మరల్చడం | 29 | దగ్గరగా ఉన్నవస్తువుల్ని, దూరంగా ఉన్న వస్తువుల్ని మార్చి మార్చి చూస్తాడు | 12వ నెల |
| ఈ హెచ్ సి* | 30 | క్రేయాన్‌తో రాస్తాడు | 14వ నెల |
| పరిసరాల పట్ల అవగాహన | 31 | బొమ్మల పుస్తకాల్ని చూడడంలో ఆసక్తి | 14వ నెల |
| ఈ హెచ్ సి* | 32 | మూడు క్యూబ్‌లతో తేలికపాటి కట్టడాలు నిర్మిస్తాడు | 18వ నెల |
| ఈ హెచ్ సి* | 33 | అడ్డంగా నిలువుగా ఉన్న గీతలను పునరావృతం చేస్తాడు.(మళ్ళీ మళ్ళీ గీస్తాడు) | 24వ నెల |
| పరిసరాల పట్ల అవగాహన | 34 | దాచిపెట్టిన వస్తువుల్ని చూపుల్తో వెదకుతాడు | 24వ నెల |
| ఈ హెచ్ సి* | 35 | 8 క్యూబ్‌లతో టవర్‌ను నిర్మిస్తాడు | 27వ నెల |
| ఈ హెచ్ సి* | 36 | వృత్తం, త్రికోణం వంటి తేలికి పాటి ఆకారాల్ని పోల్చి చూస్తాడు | 36వ నెల |
| ఈ హెచ్ సి* | 37 | వృత్తాన్ని అనుకరించగలుగుతాడు | 36వ నెల |

ఈ హెచ్ సి* కన్ను, చేతుల సమన్వయం.

ఈ పరీక్షల జాబితాలో పిల్లల సామర్థ్యంతో బాటుగా వాటిని ఏ ఏరియాలో, ఏ వయసులో నైతే వారు చేస్తున్నట్టుగా చూపించడం జరిగిందో, వాటిని వారు సాధారణంగా చేయగలుగుతారు. మీ పిల్లవాడు గనక, అతడి వయసును బట్టి పై పనులు చేయలేని పరిస్థితుల్లో ఉంటే మీరు మీ పిల్లల ఇష్టానికి తగిన విధంగా ఉండే క్రియాకలాపాల్ని అన్వేషించడం కోసం అభివృద్ధిపరమైన క్రియలకు అనుగుణమైన యూనిట్లను ఎంచుకోవలసి ఉంటుంది.

ఈక్రింద తెలిపిన వాటిలో ఏదైనా లోపం మీ పిల్లవాడిలో గమనిస్తే, వెంటనే మీరు నేత్ర వైద్యుణ్ణి/డాక్టర్‌ను సంప్రదించవలసి వుంటుంది.

క్రింద తెలిపిన వాటిలో ఏదైనా మీ పిల్లవాడిలో ఉంటే కంటిచూపుకి సంబంధించిన సమస్య ఏర్పడినట్లుగా సందేహించవచ్చును:

- 3 నెలల వయస్సులో చూపుతో చూపులు కలపలేక పోవడం.
- 3 నెలల వయస్సు నిండిన తర్వాత కూడా సరిగా చూపు నిలపలేకపోవడం
- 6 నెలల వయస్సులో కూడా సరిపోనంతగా చేరిక లేనిచో.

**సమస్యను వ్యక్తంచేసే కంటి చూపు కదలికలు**

| వ.నెం | కదలికలు(బిహేవియర్) |
|---|---|
| 1. | కంటిపాపను అతివేగంగా త్రిప్పటం. |
| 2. | కంటిపాపలు లోపలికి పైకి క్రిందకి పరస్పరం భిన్నంగా కదులుతున్నప్పుడు. |
| 3. | కళ్ళను బాగా రుద్దుకుంటున్నప్పుడు. |
| 4. | ఒక కన్ను మూతబడి ఉండడం లేదా కనురెప్పమూసుకొని పోవడం. |
| 5. | దగ్గరగా పని చేసేటప్పుడు మొహం లోని నరాలు చిట్లించడం. |
| 6. | దగ్గరగా పనిచేసేటప్పుడు వంకరగా చూడడం/ కనురెప్పల్ని తరచూ మూస్తూ ఉండడం/ కనుబొమ్మల్ని పైకెత్తడం/ ముఖం వికృత్తంగా పెట్టడం. |
| 7. | వికృత్తంగా ముఖకవళికల్ని ప్రదర్శించడం. |
| 8. | చూసేటప్పుడు తలవంచడం లేదా తల ముందరికి తెచ్చి వంగడం. |
| 9. | చూపును పరీక్షించేటప్పుడు వస్తువల్ని కళ్ళకు చాలా దగ్గరగా తెచ్చి పట్టుకున్నప్పుడు. |
| 10. | కళ్ళను నిరంతరం వంకరగా పెడుతున్నా లేక రెండు కళ్ళనూ ఒక్కసారి త్రిప్పలేనప్పుడు. |
| 11. | వెలుతురు ఎక్కువగా ఉన్నప్పుడు చాలా ఇబ్బంది పడతాడు (ఫోటో ఫోబియా) |
| 12. | నడుస్తూ ఉన్నప్పుడు వస్తువులతో ఢీకొంటాడు. |
| 13. | తెలిసిన మొహాల్ని చూసినా స్పందించడు. |
| 14. | వస్తువులకు దగ్గరగా వెళ్ళే సామర్థ్యం ఉండదు. |
| 15. | సూర్యాస్తమయం తరువాత చూడడంలో ఇబ్బంది ఉండడం. |


**సమస్యని వ్యక్తపరిచే కంటి చూపుకు సంబంధించిన కొన్ని సంకేతాలు:**

| వ. నెం. | చూపుకు సంబంధించిన సంకేతాలు |
|---|---|
| 1. | కళ్ళల్లో ఎరుపుదనము. |
| 2. | కళ్ళనుండి బాగా నీళ్ళుకారడం. |
| 3. | కనురెప్పలపైన లేక కనురెప్పల క్రింద ఉబ్బడం. |
| 4. | కంటిపాపల పరిమాణంలో తేడాలు. |
| 5. | కంటిరెప్పల్ని బాగా కదిలించడం, వాయడం. |
| 6. | కనురెప్పలు వాలిపోతూ ఉండడం. |
| 7. | ఎండిపోయిన, చారలతో లేక ఏదైనా ఆవరించి ఉండడం. |
| 8. | కంటిపాపల్లో ఒకటిగాని, రెండూగాని బూడిదరంగు లేదా తెల్లగా మారడం. |
| 9. | కళ్ళ పరిమాణం, ఆకృతి లేక నిర్మాణంలో తేడాలు ఉండడం. |

కంటిచూపుయొక్క ప్రాముఖ్యత ఏమిటో మీ పిల్లవాడికి సంబంధించిన ఏ విధమైన కంటి సమస్యనైనా ఎలా గుర్తించాలో మీకు అవగతమైంది. ఇక దృష్టి(చూపు) వికాసం యొక్క వివిధ రంగాల్లో, ఉండే చూపు ప్రాముఖ్యం గురించి సంక్షేపంగా చర్చిద్దాం.

అధ్యాయం 2

# అభివృద్ధికి చెందిన వివిధ రంగాల్లో కంటిచూపుకు ఉన్న ప్రాముఖ్యం



## 1. మోటార్ అభివృద్ధి

- మోటార్ అభివృద్ధిలో చూపుకు ప్రయోజనకరమైన పాత్రవున్నప్పటికీ కంటిచూపు లోపంతో బాధపడే పిల్లలు ఇతర పిల్లల్లాగే అదే సమయంలో, అదే క్రమంలో మోటార్ అభివృద్ధి ఫలితాలు కొన్నిటిని సాధించగలుగుతారు.

- చూపు మందగించి ఉన్న ఈ పిల్లలు తమ చేతుల్ని చూస్తారు, ఒంటరిగా కూర్చోడం మొదలుపెడతారు, దొర్లడం, నడిచేటప్పుడు కాలెత్తి నడుస్తారు. చేతులు, మోకాళ్ళ సహాయంతో లేచి నిలబడతారు. ఇతర సాధారణ పిల్లల్లాగానే, ఆ వయసులోనే ఒంటరిగా లేచి నిలబడతారు. అయినా, వారిలో స్వయంగా మొదలైన శక్తి పొందడంలోనూ, వస్తువుల్ని అందుకోడంలోనూ చాలా జాప్యం ప్రదర్శిస్తారు.


- వారిలో బోర్లా పడుకునే (పొట్ట వైపు) సామర్థ్యం లోపించిన కారణంగా, వారి వీపులో ఉన్న కండరాలు వృద్ధి పొందలేవు. దీనివల్ల రెండు పార్శ్వాల క్రియాకలాపాల నిమిత్తం చేతుల్ని ఉపయోగించడం అనేది కూడా నిషేధించినట్టయిపోతుంది. కాని పిల్లవాడిలో మధ్యరేఖవైపు తిరగడం(చేతుల్ని శరీరం మధ్యలోకి తేవడం) మరియు (వెల్లకిలా పడుకోవడం) వీపు నేలకానించి పడుకునే స్థితిలో చేతిపై దృష్టి నిలపలేక పోవడమే లోపం ఏర్పడుతుంది.

- పరిసరాల్లో ఉండే వస్తువుల్ని సమీపించడం, అవి ఎక్కడున్నాయో నిర్ధారించడంలో సమస్యగా ఉన్న పిల్లల్లో లోపం ఉంటుంది. ఈ గుణం ఉన్నప్పుడు ఊహ సరియైనదిగా ఉండక, ఆ పిల్లవాడు అస్తవ్యస్తంగానో లేక భ్రమలోనో ఉంటాడు.

- పిల్లవాడు స్వయంగా, తాను ప్రారంభించిన కదలికను(మొబిలిటీ) పొందుతాడు. అంతేకాక, ఒక దశనుండి మరో దశకు మారడం అనేది అతనికి పెద్ద సవాలుగా పరిణమిస్తుంది.

- కారణ ప్రభావాల విషయంలో జాప్యం జరుగుతుంది. ఎందుకంటే వాటిని నియంత్రించడం అనేది తమ పరిసరాలపై ఆధారపడి ఉండదు, మరియు ప్రారంభిక కదలికలో ప్రోత్సాహం కూడా ఉండదు.

## 2. సంజ్ఞానాత్మకమైన అభివృద్ధి



- బాల్యదశలోని మొదటి రెండు సంవత్సరాల్లో, అత్యధికమైన సంకల్పనాత్మక ( కాన్సెప్ట్) భావాల వికాసం కోసమై, లోకాన్ని పరిశీలించి తెలుసుకునే నిమిత్తం, అతని సామర్థ్యం చాలా ప్రాధాన్యత సంతరించుకుని ఉంటుంది.
- వస్తువు శాశ్వతమైన గుర్తింపు ఇచ్చే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఎలాగంటే వస్తువనేది ఉంటుంది. కాని దాన్ని చూసే, స్పర్శించే లేదా దాన్ని గురించి వినే అవకాశం లేదు.
- పిల్లవాడిలో భాషాగతమైన వికాసం, వ్యావహారిక భావనలు కూడా చాలావరకూ వస్తువుయొక్క స్థాయిత్వ వికాసంపైనే ఆధారపడి ఉంటాయి. ఇవే కాకుండా వస్తువుల్ని అన్వేషించడం మరియు వాటిని వెదకి పట్టుకోవడం అనేవి, జ్ఞాపకం పెట్టుకోవడం మరియు గమనించడం. ఈ రెండూకూడా సంజ్ఞానాత్మకత దృష్ట్యా ప్రధానమైనవి. (అర్థం చేసుకోవడం, ఆలోచించడం మరియు కారణ సామర్థ్యం)
- స్థానిక సంబంధం, స్థానిక పునశ్చరణ,(ఓరియంటేషన్) మౌఖిక మరియు సాంకేతిక భాష, ఆకారం, పరిమాణం, రంగుల్ని వేరు చేయడం, వస్తువుల్ని గుర్తించడం వంటి సంకల్పనలు చూపు సహాయంతో వృద్ధి చెంది, వేగం పుంజుకుంటాయి.


## 3. సామాజిక అభివృద్ధి

- సామాజిక నైపుణ్యాలను(సామర్థ్యాలను) సంపాదించడం మరియు తమ చుట్టూ ఉండే మనుషుల్ని పరస్పర ప్రభావితుల్నిగా చేసే సామర్థ్యం శైశవదశలోనే వారిలో వృద్ధి చెందుతుంది. ఇలా బాల్య దశలోకూడా వృద్ధి చెందడం అనేది చాలా అవసరం.
- దృష్టిని ఉపయోగించే కారణంగానే, శిశువు కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడడం, నవ్వడం, తగినట్టుగా స్పృశించడం, ఆడే పిల్లలదగ్గరకు వెళ్ళడం, తనతోడివారి దృష్టిని ఆకర్షించడం, వారితో ఆడడం, స్నేహం చేయడం దాన్ని కొనసాగించడం వంటి పనులు చేస్తాడు.
- దృష్టిలోపం ఉన్న శిశువులు, పిల్లల్లో అపరిపక్వమైన, విపరీతమైన, సామాజిక ప్రవర్తన, ఆటలు మరియు పరస్పరం ప్రభావం చూపించే వికృతమైన, విద్దూరమైన చర్యలు ఉండే కారణంగా వారు తేలికగా చాలా తక్కువ సంఖ్యలో స్నేహితుల్ని పొందగలుగుతారు.
- తమవంటి వారివల్ల కలిగే ప్రతికూల అనుభవాలు, తల్లదండ్రులు ప్రదర్శించే అతి భద్రతలు కంటి చూపు సమస్యలున్న పిల్లల్లో సామాజిక కలుపుగోరుతనాన్ని తగ్గించి వేస్తాయి.
- అంతర్ వ్యక్తిగతంగా, ప్రభావితం చేయగలిగి ఉండే సామర్థ్యాల లోపం అనేది - ఖాళీ సమయంలో చేసే క్రియా కలాపాలు, ఉద్యోగం లేదా వృత్తిపరమైన పనులను జీవితాంతం గాఢంగా ప్రభావితం చేస్తుంది.



## 4. క్రీడల అభివృద్ధి

కంటిచూపులోపం ఉన్న పిల్లలు, సాధారణమైన చూపు ఉన్న పిల్లల క్రీడలలో ముఖ్యంగా మూడు రకాలైన భేదాలుంటాయని పరిశోధనల్లో వెల్లడి అయింది.





- దృష్టిలోపం ఉన్న పిల్లలు తమ చుట్టూ ఉండే పరిసరాల్ని, వస్తువుల్ని గుర్తించడంలో గ్రహించడంలో జాప్యం చేస్తారు.
- వాళ్ళు రోజూ ఆడే ఆటల్లో తక్కువగా పాల్గొంటారు.
- వాళ్ళు క్రియల్ని అనుకరిస్తారు మరియు తరువాత అభివృద్ధి పరమైన ప్రక్రియలోని పాత్ర నిర్వహణలో(రోల్ ప్లేయింగ్) నిమగ్నులై పోతారు.

**దృష్టిలోపం ఉన్న పిల్లల ఆటలకు సంబంధించిన ఇతర లక్షణాలు:**

- వస్తువులను అందుకునేటప్పుడు తమ చేతుల్ని ఉపయోగించుకోవడంలోనూ, వస్తువులను గుర్తించడం – తెలుసుకునే విషయంలోనూ వైఫల్యం పొందుట.
- క్రియల్ని అనుకరించడంలోనూ మరియు క్రీడలకు సంబంధించిన దైనిక క్రియలలోనూ ఆలస్యంగా వృద్ధి చెందడం.
- మిగతావారితో కలవకుండా విడిగా ఆడడమో లేక ఒంటరిగానే ఆడుకుంటారు.
- శారీరకమైన ఉపయోగం మరియు శ్రవణేంద్రియ ప్రేరేపణ ద్వారా ఆడే ఆటల్ని ఇష్టపడడం.
- నటన లేదా అనుకరిస్తు చేసే అభినయం (డాక్టర్‌లాగా అభినయించడం) మరియు బొమ్మలాటలు వీరిలో వృద్ధి చెందవు.

### 5. మాట్లాడడం మరియు భాషాభివృద్ధి

- సామాన్యంగా కంటిచూపు సమస్యతో బాధపడే పిల్లల్లో భాష నేర్చుకునే ప్రవృత్తిపైన ఏ ప్రభావమూ ఉండదు. కాని కొన్ని సందరాబ్భల్లోనే ఈ విషయంలో జాప్యం జరగడం మనం గమనించవచ్చు.
- సాంకేతికమైన మరియు మౌఖికమైన భాషలను అనుకరించడంపై ప్రభావం ఉంటుంది. కాని ప్రధానంగా సాంకేతిక భాషే ప్రభావితం అవుతుంది.





- సంకల్పనా వికాసం (కాన్సెప్ట్ డెవలప్‌మెంట్) మరియు సాధారణ ఆలోచనలు - రెండూ కూడా ప్రభావితం చెందుతాయి.
- కొంతమంది పిల్లల్లో ఉచ్ఛారణకు సంబంధించిన సమస్యలు మనకు గోచరిస్తాయి, ఎందుకంటే వారికి పెదాలను కదిపే విధానం చాలా కష్టతరంగా ఉంటుంది.

## దృష్టి అభివృద్ధికి చెందిన అంశాలు

దృష్టి అనేది ఒకే ప్రత్యేకమైన క్రయంపద్ధతిలో వృద్ధి చెందుతుంది. రాబోయే అధ్యాయాల్లో, ప్రతిఅభివృద్ధికి చెందిన విస్తృత వర్ణనతో బాటుగా పిల్లల దృష్టి సామర్థ్యాలను ప్రేరేపించగలిగే ఈ క్రింది క్రియాకలాపాలు ఉదహరించడం జరుగుతుంది.

- లక్ష్యం నిర్ధారించడం(లక్ష్యబంధం)
- స్థల నిర్ధారణ(లోకలైజేషన్) చేయడం
- (అన్వేషించడం/ట్రాకింగ్) మార్గాన్వేషణ చేయడం



ఈ దృష్టి సామర్థ్యాలకు శిక్షణ నిచ్చే పద్ధతులు:

- చూపులు కలపడం ( ఐ కాంటాక్ట్)
- చూపు మరల్చడం (గేజ్ షిప్టు)
- స్వీయ అవగాహన
- అనుకరణ
- కన్ను-చేతుల సమన్వయం
- పరిసరాల పట్ల అవగాహన




Chapter III

# మధ్యవర్తిత్వంకోసమై ప్రారంభిక క్రియాకలాపాలు


క్రియా కలాపాలు మొదలుపెట్టడానికి ముందుగా గమనించవలసిన విషయాల్లో కొన్ని ప్రారంభిక క్రియాకలాపాల జాబితా క్రింద ఇవ్వడం జరిగింది.

- క్రియాకలాపాలు మొదలుపెట్టడానికి ముందు పిల్లలు మరియు సంరక్షకులు, ఇద్దరూ తయారుగానూ, హాయిగానూ ఉండాలి.
- గదిలోకి వచ్చేటప్పుడు లేదా అటువైపు వెళ్ళే సమయంలోనూ పిల్లవాణ్ణి పేరుపెట్టి పిలవాలి లేదా అతణ్ణించి ఏదైనా ప్రత్యేకమైన స్పందన లేదా ప్రతిక్రియ అవసరమైనప్పుడు కూడా పేరుతోనే పిలవండి




- పిల్లవాడితో ఈ విధమైన క్రియాకలాపాలు చేసే వ్యక్తి ఆ పిల్లవాడికి బాగా తెలిసిఉంటాడు లేదా ఆ వ్యక్తి/వ్యక్తులు సామాన్యంగా తల్లిదండ్రులే అయివుంటారు.
- పిల్లవాడితో ఇటువంటి క్రియాకలాపాలు చేసే సమయంలో మీ దృష్టిని అటూఇటూ మరల్చడాన్ని బాగా తగ్గించండి.
- పిల్లలు ఉపయోగించే వస్తువులన్నీ భద్రంగానూ, శుభ్రంగానూ ఉన్నాయని నిశ్చయ పరచుకోండి.
- అన్ని క్రియాకలాపాలనూ దైనందిన పనులతోబాటుగా నిర్వర్తించండి దీనివల్ల సమయం ఆదా అవడమే కాక, పిల్లవాడు ఎంతో అర్థవంతమైన సందర్భం ద్వారా నెరవేర్చుకుంటాడు.

- పిల్లవాడు ఇందులో పాల్గొనే విషయంలో బలవంతం ఏమీ చేయకండి. ఈ విషయంలో పిల్లవాడి సహకారం చాలా అవసరం. దీనివల్ల అతనికి లాభం కలుగుతుంది.
- మొదట్లో చేసే ప్రయత్నాల సందర్భంలో గనక పిల్లవాడు క్రియలను నిర్వహించడంలో ఉత్సాహం చూపకపోతే నిరాశపడవద్దు, మనసు చిన్నబుచ్చుకోనూ వద్దు.
- పిల్లవాడు గనక మిమ్మల్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయకపోతే వాడితో క్రియాకలాపాలంటే ఏమిటో అవి మొదలుపెట్టే ముందు వివరించండి.




- పిల్లవాడి సామర్థ్యం మెరుగుపరచడానికి కొన్ని క్రియాకలాపాల్ని పునరావృతం చేయాల్సిఉంటుంది. పిల్లవాడి వయసు, లోపం స్థాయి, అతడేవిధంగా నేర్చుకుంటున్నాడో నిర్ధారిస్తాయి.
- పిల్లవాడూ, మీరు (పిల్లవాడు, సంరక్షకుడు) ఇద్దరూ పూర్తిగా జాగరూకులై, సిద్ధంగా ఉన్నప్పుడే ఈ క్రియాకలాపాల్ని నిర్వర్తించే ప్రయత్నం చేయండి.
- పిల్లల ప్రతిక్రియ పట్ల సంవేదనాత్మకంగా (సెన్సిటివ్‌గా) ఉండండి. ప్రతి పిల్లవాడూ తనలో ఉన్న ఇష్టాఇష్టాల్ని తనదైన ప్రత్యేకశైలిలో, వేరువేరుగా వ్యక్తం చేస్తాడు.


- పిల్లవాడి ఇష్టాఇష్టాలపై పూర్తిగా శ్రద్ధ వహించండి.
- పిల్లవాడు క్రియాకలాపాల పట్ల సానుకూలంగా ప్రతిక్రియ వ్యక్తం చేసినప్పుడో లేదా మీతో మాట్లాడిన ప్రతిసారీ మీరు వాణ్ణి ప్రోత్సహించండి.
- ఏ క్రియ గూడా పిల్లవాడికి బోర్ కొట్టేవరకూ చేయకండి.
- పిల్లవాడు క్రియాకలాపాల్లో ఆసక్తి చూపించేంతవరకూ, దానిలో ఆనందం పొందుతున్నంతవరకూ మాత్రమే వాటిని పొడిగించండి. క్రియాకలాపాల్లో వైవిధ్యం ఉండేలాగా, వాటిలో పిల్లవాడు నిమగ్నమై పోయేలా చూడండి.
- శారీరక సమస్యలున్న బాలుడికి శారీరక సహాయం చేయండి. ప్రత్యేకమైన సమస్యతో బాధపడే పిల్లవాడిని ఎటువంటి స్థితిలో ఉంచాలన్న విషయం తెలుసుకునే నిమిత్తం ఇందులో ప్రత్యేక శిక్షణ పొంది ఉన్న (ప్రొఫెషనల్ వ్యక్తి) వారి సహాయం తీసుకోండి.
- పిల్లవాణ్ణి ఎత్తుకునే ముందు లేదా ముట్టుకోడానికి ముందు అతనితో చక్కగా, మంచిగా మట్లాడండి.
- పిల్లవాడినుండి అనుకూల ప్రతిక్రియ పొందే నిమిత్తం అతడి మొత్తం శరీరాన్ని పరీక్షించాలి గాని కేవలం కళ్ళను మాత్రం పరీక్షించగూడదు.
- పిల్లవాడితో ప్రధానంగా, మృదు మధురంగా ప్రవర్తించవలసి ఉంటుంది. ఎందుకంటే అతనిలో చూపుకి సంబంధించిన లోపం ఉంది. లేకుంటే అది అతనికి దోహదపడి ఉండేది.
- క్రియా కలాపాలు మొదలుపెట్టడానికి ముందు ఉపయోగించే ప్రతి వస్తువును వాడు తనచేత్తో తాకి, తెలుసుకునేట్టుగా చేయండి.
- వాతావరణంలో ఉండే ప్రతివస్తువు గురించీ పిల్లవాడికి మాటిమాటికీ తెలియ చేయండి.
- పిల్లవాణ్ణి ఒకగదిలోంచి మరో గదిలోకి తీసుకుని వెళ్ళేటప్పుడు లేదా ఒక చోటునుండి మరో చోటికి మార్చేటప్పుడు దారి గురించి చెప్పి దాన్ని వాడు గుర్తు పెట్టుకునేట్టు చేయండి.
- పిల్లవాడు గనక దృష్టి ప్రేరేపణ పట్ల సంవేదనాత్మకంగా (సెన్సిటివ్‌గా) ఉండే పక్షంలో ఉంటే లేదా అతనికి కళ్ళు నులుపుకునేటువంటిది ఏదైనా వ్యాధి ఉంటే, క్రియకలాపాలు ప్రారంభించేముందు వృత్తి విశేషజ్ఞులకు(ప్రొఫెషనల్సుకి) చూపించి వారి అభిప్రాయం తెలుసుకోండి.

## దృష్టిలోపంలోని రకాలు


దృష్టిలోపం ఏ రకమో దాన్ని బట్టి క్రియాకలాపాలు వేరుగా ఉంటాయి.

దృష్టిలోపాలు మూడురకాలుగా ఉంటాయి:


పెరిఫెరల్ చూపు లోపం



కేంద్రీయ దృష్టిలోపం



మసక చూపు లోపం



పెరిఫెరల్ చూపు లోపం - కేంద్రీయ దృష్టిలోపం - మసక చూపు లోపం ప్రకారానుసారంగా దాని క్రియాకలాపాలు కూడా వేరు-వేరుగా ఉంటాయి. అందువలన నేత్రవైద్యుడు/దృష్టి పునర్నివాస వృత్తివిశేషజ్ఞుడు /డాక్టర్ వైద్యసంస్థ/ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్ని - క్రియాకలాపాలు ప్రారంభించడానికి ముందు - సంప్రదించండి.

అధ్యాయం
4

# అభివృద్ధి పరమైన క్రియాకలాపాలు:

యూనిట్-1 లక్ష్యం నిర్ధారించడం (లక్ష్య బంధనం)



యూనిట్-2 స్థల నిర్ధారణ



యూనిట్-3 మార్గాన్వేషణ చేయడం(వెదకులాట/ ట్రాకింగ్)



యూనిట్-4 నేత్ర సంపర్కం



యూనిట్-5 స్వీయ అవగాహన



యూనిట్-6 అనుకరణ



యూనిట్-7 చూపు మరల్చుట



యూనిట్-8 కన్నుచేతుల సమన్వయం




యూనిట్-9 పరిసరాలపట్ల అవగాహన



# లక్ష్యం నిర్ధారించడం (లక్ష్య బంధనం)

## ప్రస్తావన

చూపు మెరుగు పరచడంలో అన్నిటికన్నా మొదటి సామర్థ్యం వస్తువుపై దృష్టిని నిలపడం లేక లక్ష్యబంధనం అని చెప్పవచ్చును. దృష్టిని నిలిపే సామర్థ్యం ఒక క్రమ పద్ధతిలో ఏర్పడుతుంది. పిల్లవాడు ముందుగా వెలుగును చూస్తాడు తరువాత మనుష్యుల మొహాలవైపు చూస్తాడు, అలాగే చివరికి ఆ వస్తువుపై దృష్టి సారిస్తాడు. పిల్లవాడు జన్మించగానే వెలుగుపై చూపును ఫోకస్ చేసే సామర్థ్యం కలిగి ఉంటాడు. పుట్టినప్పుడు పిల్లవాడి సామర్థ్యం కేవలం ఫోకసింగ్ పైనే ఉంటుంది. వెలుగుపై దృష్టి సారించే సామర్థ్యం లేకపోతే అది పొందడంలో జాప్యం జరుగుతుంది. పిల్లవాడు దృష్టి ఫోకసింగ్ చేయలేకపోవడం వెనక ఎన్నో కారణాలు ఉంటాయి.




## దృష్టి నిలపడంలో ఉన్న ప్రాముఖ్యత

- ఇది ప్రాథమిక దృష్టి సామర్థ్యం.
- వస్తువుల గుణాలను తెలుసుకోవడంలో ఇది పిల్లవాడికి చాలా వరకూ సహాయపడుతుంది.
- పిల్లవాడి దృష్టిని కేంద్రీకరించడంలోనూ/ చాలాసేపు వరకూ వస్తువుపై అతడి దృష్టి లగ్నం చేసే సామర్థ్యం ఏర్పరచడంలోనూ ఇది సహాయపడుతుంది.
- దీన్ని చూపుకు సంబంధించి ఒక మైలురాయిగా చెప్పుకోవచ్చును. తరువాత ఉత్పన్నమయ్యే గుణాలు అంటే, అన్వేషించడం, చూపులతో చూపులు కలపడం వంటివి వృద్ధి చెందడంలో ఇది దోహదం చేస్తుంది.










## లక్ష్యం నిర్ధారించడం
## (లక్ష్య బంధనం)








## సాధారణ అంశాలు:

- ఎంతగా వీలైతే అంతసేపటివరకూ పిల్లవాడి దృష్టిని ఏదైన వస్తువుపై నిలిపి ఉంచడానికి ప్రయత్నించండి.
- పిల్లవాడు దేన్నైనా తీక్షణంగా, నిరంతరంగా చూస్తూ ఉంటే వాడి ధ్యానభంగం చేయకండి. ఇలా ఏదన్నా ప్రత్యేకమైన వస్తువును చాలాసేపు చూస్తూఉంటే కొంతసేపటికి ఆ పిల్లవాడు విసుగు చెందడం స్వాభావికం.
- పిల్లవాడి దృష్టిని ఆకర్షించడం కోసం రకరకాల వస్తువుల్ని ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఒకే వస్తువుని చాలా సేపు అలాగే చూస్తూ ఉంటే వాడు తేలికగా విసుగు చెందుతాడు.
- పిల్లవాడు గనక వస్తువుకన్నా మొహం చూడడంలో ఎక్కువ ఆసక్తి చూపిస్తే, వాడితో అలా మాట్లాడుతునే ఉండండి. ఆ విధంగా మాట్లాడుతూనే వస్తువును మొహం దగ్గరగా తీసుకవెళ్ళి పిల్లవాడి దృష్టి వ్యాపించిన చోటునుండి మీ ముఖాన్ని కొంచెం క్రిందకు వంచండి.

## దృష్టి నిలపడం మెరుగు పరచే క్రియాకలాపాలు

### మొదలు పెట్టండి.

- చీకటిగా ఉన్న గదిలో ఈ క్రియాకలాపాలు ప్రారంభించే ప్రయత్నం చేయండి. పిల్లవాడు తన దృష్టిని ఫోకస్ చేసినపుడు క్రియాకలాపాలను తక్కువ కాంతి ఉన్న గదిలో నిర్వహించండి. చివరగా సాధారణమైన వెలుగులో చేయండి.




రంగుకాగితముతో చుట్టబడిన టార్చి







- నీలం-పసుపు, తెలుపు- నలుపు వంటి విరోధాత్మక వర్ణాలు, పల్చని రంగుల కంటే ఎక్కువగా పిల్లవాణ్ణి ఆకర్షిస్తాయి. కాబట్టి పిల్లవాడి అన్ని క్రియాకలాపాల్లోనూ, బెడ్ షీట్లు ఫ్లోర్ మ్యాట్లు, వాల్ పేపర్లు, గృహోపకరణాలు, చివరికి పిల్లవాడి దుస్తులు – వీటన్నిటి రంగులు గాఢంగా, పరస్పర వైవిధ్యంగా ఉండేట్టుగా ఏర్పాటు చేయాలి.



- పిల్లవాడు పల్చని రంగులో ఉన్న బొమ్మల మీదో లేక మెరిసే పల్చని రంగులో ఉండే వస్తువుపై తన దృష్టి కేంద్రీకరించేట్టు చేయండి. బొమ్మని పరస్పరం వైరుధ్యంగా ఉండే రంగు నేపథ్యానికి వ్యతిరేకంగా ఉండేట్టు చూసి వాడి చేతికివ్వండి. ఆ బొమ్మగనక మెరుస్తూ ఉండే ఎరుపురంగులో ఉంటే బ్యాక్ గ్రౌండ్ షేడ్ రూపంలో తెలుపు లేక పల్చని పేస్టల్ షేడ్‌లను ఉపయోగించండి.

- తెలుపు నలుపు రంగుల సమ్మేళనం పిల్లల్లో ఆసక్తిని రేకెత్తించే రంగుల జంటగా గుర్తించడం జరిగింది. బెడ్ కవర్లు తెల్లని తెలుపురంగులోనూ దానిపై అలంకరించే ఇతర వస్తువులు మెరిసే నల్లని రంగులో ఉండాలి. అలాగే స్నానాలగది, వంట గదుల్లో పరస్పరం వైవిధ్యంగా ఉండే రంగుల రాళ్ళు పరిపించాలి.

- సాధారణమైన నేపథ్యం (బ్యాక్ గ్రౌండ్) లేక మెరిసే రంగులుండే చిత్రాలు/పోస్టర్లు ఏర్పాటు చేయడానికి వీలుగా ఉండే గోడలు ఎన్నుకోవాలి.

- కొందరు పిల్లలైతే, గదిలోని ఇతర ప్రదేశాల కన్నా బాగా వెలుతురు ఉండే మరియు రంగు-రంగు దీపాలు అలంకరించిన స్థలాన్ని బాగా ఇష్టపడతారు.




## క్రింద పొందుపరచిన వాటిలో ఏదో ఒక క్రియాకలాపం నిర్వహించడానికై ప్రయత్నించండి:


- పిల్లవాడి ఎదురుగా మిలమిలా మెరిసే ఒక రంగుల టార్చ్‌లైటు ఉంచండి.
- ముందుగా రెండు ప్రాథమిక రంగులు - నలుపు, తెలుపు రంగుల్ని ప్రయోగించండి, తరువాత మిశ్రమ రంగుల్ని ప్రయోగించండి.
- పిల్లవాడు టార్చిలైటు వంక చూడగానే, వాడిమొఖం, చేతులు, కాళ్ళమీద కాంతి పడేట్టు చేయండి.



- పై క్రియాకలాపాలు నిర్వహించే క్రమంలో గోడపై కాంతి పడేట్టు చేసి తరువాత కాంతిని అడ్డంగా, నిలువుగా త్రిప్పండి.




- ఎక్కువ కాంతికి సంబంధించి తేలికగా లభించే మూలం బైసికల్ రిఫ్లెక్టర్లు. అలాగే వివిధ రంగుల గ్లేజ్ పేపర్లు చూపిస్తూ వీటిని ఇంకా ఆసక్తి కలిగించే విధంగా చేయవచ్చును.
- పిల్లవాడి మొహం దగ్గరగా ఒక చేయి దూరంలో బాగా ఆకర్షణంగా కనబడే బొమ్మను పట్టుకుని ఉంచి, దాన్ని మెల్ల మెల్లగా అతడి భుజాలవైపు తిప్పండి.
- పిల్లవాణ్ణి కూర్చోపెట్టి వాడి ఎదురుగా ఒక అద్దం ఉంచండి.
- వసారాలో ఒక మెరుస్తున్న దడదడా శబ్దం చేసే, అటూ ఇటూ తిరిగే బొమ్మ నొకదాన్ని వ్రేలాడదీయండి. (ర్యాటిల్)





- ఇంటి కిటికీలకు సెలోఫెన్ లేక ఎసిటేట్ కాగితం అంటించండి.
- పిల్లలు పడుకునే చోట, కప్పుపైన చంద్రుడు-నక్షత్రాల ఆకారంలో ఫ్లోరసెంట్‌ను అంటించవచ్చును.
- పిల్లవాడి చుట్టూ నియోన్ లేస్‌లను ఏర్పాటు చేస్తే వాడి దృష్టి దానిమీదే ఉంటుంది.
- టార్చి లేకుంటే, దానిస్థానే ఇంట్లోనే ఉండే క్రొవ్వొత్తులు గాని, లాంతర్ గాని, ప్రమిద దీపాలు గాని ఉపయోగించవచ్చును. అయితే, ఈ క్రియాకలాపాలు మొదలు పెట్టే ముందు అవసరమైన అన్ని జాగ్రత్తలూ తీసుకోవలసిన అవసరం ఉంటుంది.
- క్రియా కలాపాలు ప్రారంభించేముందు, పిల్లవాడి ప్రక్కకు అటూ ఇటూ ఇలాస్టిక్ తాడు కట్టి, రంగురంగుల కాగితాలు, అలంకరణ పేపర్లు, ర్యాటిల్స్, పగలని అద్దాలను వేలాడదీయండి.
- ఇలాస్టిక్ తాడు మీద ఫ్లోర్‌సెంట్ బంతుల్ని కట్టి ఉంచవచ్చును.
- గవ్వలతో చేసిన మెరిసే రంగు రంగుల ఆట బొమ్మల్ని ఇతర మెరిసే రంగు వస్తువుల్ని కూడా ఉపయోగించవచ్చును.
- పిల్లల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసేటప్పుడు, సాదా డిజైన్లు ఉన్న పెద్ద పెద్ద బొమ్మలు, తరువాత చిన్న వస్తువుల్ని ప్రయోగించవచ్చును.
- క్రియా కలాపాలపై పిల్లవాడి దృష్టిని కేంద్రీకరించేట్టుగా చేయడం కోసం మెరిసే చేతితోలు బొమ్మల్ని వాడితే చాలా ఉపయోగకరంగా ఉంటుంది.








స్థలం నిర్ధారించడం





# స్థలం నిర్ధారించడం

## ప్రస్తావన

ప్రేరణ కలిగించే జన్మస్థానం ఏదో తెలుసుకునే సామర్థ్యాన్నే స్థల నిర్ధారణ అని అంటారు. ఇక్కడ దృష్టి స్థల నిర్ధారణ అనేది ప్రేరకం యొక్క దృష్టి సంబంధమైన స్థితి యొక్క సామర్థ్యంగా గుర్తించవలసి ఉంటుంది. కంటిచూపు మెరుగుదలలోని మౌలిక సామర్థ్యాలలో ఇది ఒకటి. సాధారణంగా పెరిగే పసిపిల్లలలో సుమారు 2-3 నెలల వయసులో దీని అభివృద్ధి ప్రారంభం అవుతుంది. ఒకనెల వయస్సు వరకు పిల్లవాడు కేవలం నామ మాత్రంగా ప్రేరకం పట్ల తన ప్రతిక్రియ వ్యక్తం చేస్తాడు. కాని బుద్ధి పరిపక్వమౌతున్న కొద్దీ, వాడు వెలుగు వచ్చే దిక్కువైపు కళ్ళూ, తల త్రిప్పడం మొదలు పెడతాడు. 2–2ు సం॥ వయసులో పిల్లవాడికి తన తలతో చేసే



పనుల్లో సమన్వయం కుదురుతుంది. ఫోకసింగ్ లేక చూపు ఒకచోట నిలిపే పేరన పిలవబడే ఏదైనా దృష్టి ప్రేరకమో లేక వెలుతురు దిసగానో కళ్ళప్పగించి చూడడం అనేది ఒక సామర్థ్యం(నైపుణ్యం) గా చెప్పవచ్చు. అది సంరక్షకుడితో "చూడు! పిల్లవాడు తన చుట్టూ ఉన్న పరిసరాలలోని ప్రేరకవస్తువు పట్ల జాగరూకుడై ఉన్నాడు" అని చెప్తున్నటుగా ఉంటుంది. పిల్లవాడు వెలుతురు వైపు తిరగగానే అతడు పరిసరాలకు స్పందించి వాటి పట్ల ఆసక్తి చూపుతున్నాడని మనం గ్రహించవచ్చును. చుట్టూ జరిగే సంఘటనల్లో తనుకూడా పాల్గొనాలని అతడూ కోరుకుంటాడు.






## స్థల నిర్ధారణలోని ప్రాముఖ్యత

- పిల్లవాడు తన వాతావరణం పట్ల ఆసక్తి చూపిస్తున్నాడనేది మొదటి సంకేతం.
- ఇది ఆట బొమ్మ వరకూ చేరుకుని దాన్ని గట్టిగా పట్టుకోడానికై పిల్లవాడు చేసే మొదటి ప్రయత్నం.
- స్థల నిర్ధారణ అనేది, ఒకే సమయంలో దృశ్య, శ్రవ్య మరియు స్పర్శేంద్రియాల క్రియాశీలాత్మక ప్రతిభాగిత్వం కోరుకునే ఫలితాల్లో ఒకటి.

## సాధారణ అంశాలు

- పిల్లవాడు స్థలం నిర్ధారించే విషయంలో స్వయంగా,పాల్గొనేట్టుగా ప్రయత్నించండి. ఇటువంటి సందర్భంలో అతనికి గనక ఏదైనా ఇబ్బంది కలిగితే, కొంత శారీరకమైన తోడ్పాటును అందించండి.
- తినే పదార్థాలు, పాలపీక, బాటిల్ మొ॥ వస్తువులకు సంబంధించిన స్థల నిర్ధారణ భోజనం చేసే సమయంలో చేయవచ్చును.
- క్రియాకలాపాలు నిర్వహించే సమయంలో పిల్లవాడు విసుగు చెందకుండా లేక నిరుత్సాహం పొందకుండా ఉండేట్టు చూడండి. క్రియాకలాపాల్లో వైవిధ్యం ఉండే విధంగా ప్రయత్నించండి.






## స్థల నిర్ధారణలో సంస్కరణల నిమిత్తం క్రియాకలాపాల నిర్వహణ:

- వేరు వేరు దిక్కులనుండి, కోణాల్లోంచీ పిల్లవాడి వైపు వెలిగే రంగుల టార్చిలైట్ కాంతి పడేట్టుగా చేయండి.
- పై క్రియాకలాపాలు నిర్వహించే సమయంలో పిల్లవాడితో సంభాషిస్తూనే ఉండండి. ఎందుకంటే దీనివల్ల పిల్లవాడు వెలుగు వచ్చే దిక్కును చక్కగా గ్రహిస్తాడు. వెలుగు ఎక్కణ్ణించి వస్తున్నదో తెలుసుకునే ప్రయత్నం అతడు చేసినప్పుడల్లా, ప్రతిసారీ మీరతన్ని ప్రోత్సహించండి.
- వేర్వేరు దిక్కుల నుండి శబ్దం పుట్టించడానికై, బొమ్మల్ని దడదడా చప్పుడు చేసే వాటిని, గంటల్ని ఉపయోగించండి. అలాగే ఆ చప్పుడు ఏర్పడుతున్న చోటును తెలుసుకునేట్టుగా పిల్లవాణ్ణి ప్రోత్సహించండి.
- ఈ క్రియాకలాపాల్ని ముందుగా పిల్లవాడి భుజాల ప్రక్కనుండి, తరువాత పైనుండి, క్రిందినుండి చివరికి వివిధ దిక్కులనుండి, దూరంనుంచీ కూడా మొదలు పెట్టేందుకు ప్రయత్నించండి. పిల్లవాడు వెదకులాట ప్రారంభించి ముందుగా తన ప్రక్కల నుండి తరువాత వివిధ దిక్కుల్లో వెదికే తెలివి సంపాదిస్తాడు.
- పిల్లవాణ్ణి ఎత్తుకుని గదిలోకి వెళ్ళగానే ముందు లైటు వేసి, వాణ్ణి ఆ లైటు చూడమని చెప్పి, కరెంట్ వెలుగు ముందుగా ఏర్పడిన స్థలం గుర్తించేట్టు చేయండి.
- పిల్లవాణ్ణి చీకట్లో ఆడుకోనీయండి. హఠాత్తుగా మీరు కిటికీ లేదా తలుపుకున్న పరదా తొలగించి, కాంతి ఎటునుంచి వస్తోంది అని అడగండి.









ట్రాకింగ్ / వెదకులాట







# ట్రాకింగ్ / వెదకులాట

## ప్రస్తావన

ట్రాకింగ్ లేదా వెదకులాట అంటే ఏదైనా వస్తువును రెండు కళ్ళూ తిప్పుతూ వెంటాడడం. ట్రాకింగ్ సామర్థ్యం కలగాలంటే పిల్లవాడిలో ఇంకో రెండు సామర్థ్యాల్లో నేర్చుకోవాలి. అవి, తలను అదుపుచేస్తూ (నిలబెట్టుకుంటూ) చూపును చక్కగా ఒకచోట నిలపగలగడం. పిల్లవాడికి, కదిలే ఆటబొమ్మ లేదా వస్తువును చూడడంలో ఆసక్తి ఉండాలి. పిల్లవాడి దృష్టి పరిపక్వం అయినప్పుడు, ముందుగా వాడు కదిలే వస్తువుల్ని అడ్డంగానూ, తిరిగి నిలువుగానూ చివరికి గుండ్రంగానూ చూడగలుగుతాడు. ఈ సామర్థ్యం అంతా పిల్లవాడికి 2,3 మరియు 4 నెలల వయసులో కలిగించుకోవలసి ఉంటుంది. వెదకులాడే (ట్రాకింగ్) ఈ సామర్థ్యం,



పిల్లవాడిలో ఆ క్షణంలో తన కంటి ముందు లేనటువంటి దాన్ని వెదకులాడే అవకాశం కలిపిస్తుంది. కదిలే మనిషి వెనకాలే చూపులు కూడా కదలడం, మనుషుల మొహాలపై తన దృష్టి నిలపగలిగే సామర్థ్యాలు, పిల్లవాడి సమాచార, సామాజిక పరస్పర క్రియ యొక్క మొదటి మైలురాళ్ళుగా భావించ బడతాయి. పెద్దవాళ్ళ చూపులతో తన చూపులు కలపడం కూడా దీనితోనే మొదలవుతుంది. బహుశా పిల్లవాడిలో ఫోకసింగ్ చేయడం మరియు తన తల నిలబెట్టుకోగలిగే మౌలికమైన సామర్థ్యాలు లోపించి ఉంటే, అతడు వస్తువుల్ని అన్వేషించ లేడు.



## వెదకులాట(అన్వేషణ/ట్రాకింగ్) ప్రాముఖ్యత

- ఇది పిల్లవాడి రెండు నేత్రాల సమగ్రవికాసానికి తోడ్పడుతుంది.
- ఇది తనచుట్టూ జరిగే సంఘటనల్ని గ్రహించడంలోనూ వాటిని కోరడంలోనూ పిల్లవాడికి దోహద పడుతుంది.
- ఇది వాటంతట అవే కదిలే లేదా నడిచే లేదా బయట వాతావరణంలో ఉంచిన వస్తువలు ప్రాముఖ్యతను తెలుసుకోడంలో సహాయపడుతుంది.
- ఇది రాజీపడే సామర్థ్యాన్ని వృద్ధి పొందిస్తుంది.

## సాధారణ అంశాలు


- పిల్లవానిలో కొన్ని క్షణాల సేపైనా తన దృష్టిని దేనిపైనా నిలపలేని సామర్థ్యం కలగనంతవరకూ ట్రాకింగ్/ వెదకులాడే క్రియాకలాపాలు ఏమీ చేయవద్దు.
- ఈ విషయంలో ఒక్కొక్కటిగా అడుగు ముందుకు(అంటే ఒక క్రమ పద్ధతిలో) వేస్తూ ప్రయత్నం కొనసాగించండి. ఎందుకంటే ముందుగా పిల్లవాడు ఒకవైపునుండి మరోవైపుకు మరియు తరువాత పైకి క్రిందకి వెదకులాడడం(ట్రాకింగ్) నేర్చుకుంటాడు.

## ట్రాకింగ్ సంస్కరించే క్రియాకలాపాలు

- చిన్న చిన్న ఉపాయాలు ఆచరించడం ద్వారా ఫోకసింగ్‌కు సంబంధించిన అన్ని క్రియాకలాపాలను అమలులో పెట్టవచ్చును. దీనివల్ల పిల్లవాడు వెదకులాడడం నేరుస్తాడు. టార్చిలైట్ కిరణం మీదో లేక వెలుగు వచ్చే ఇతర వెలుతురు మూలస్థానం మీదో దృష్టి నిలబెట్టగలిగినప్పుడు ఆ వస్తువును మెల్లి మెల్లిగా ఎడమ ప్రక్కకు, కుడి ప్రక్కకు తిప్పండి.
- కిటికీ సిల్(గట్టు) మీద సీరియల్ దీపాలున్న వైర్లు ఏర్పాటు చేస్తే దానిలో ఒక్కొక్క దీపం క్రమంగా వెలుగుతూ ఆరుతూ ఉంటాయి. పిల్లవాడ్ని ఆ లైట్ల కాంతి బాగా ఆకర్షించడం జరుగుతుంది. అతడిలో ఆసక్తి, ఉత్సాహం కలుగుతాయి.
- గదిలో అటూ ఇటూ తిరుగుతూ ఉన్నప్పుడు తల్లి తన పిల్లవాణ్ణి గనక ఎప్పుడూ పేరుపెట్టి పిలుస్తూ, వాడితో మాట్లాడుతూ ఉంటే వాడు తిరుగుతూన్న తల్లి వెంట తన చూపులు తిప్పడానికి, వీలవుతుంది.
- ఫ్లోరోసెంట్ లైట్లు, చప్పుడు చేసే కార్లు, ఆటబొమ్మలు పిల్లవాడి చూపుల్ని ఆకట్టుకుంటాయి. వాణ్ణి ప్రోత్సహించడంలో ఆకర్షించడంలో అవి ముఖ్యపాత్ర వహిస్తాయి.




ఏదైనా ఒక నాణాన్ని లేక మెరుస్తూ ఉండే రంగులున్న గుండ్రని వస్తువును గదిలో దొర్లిస్తే అది పిల్లవాడి దృష్టని ఆకర్షిస్తుంది. వాడు కూడా దానివెంటే తన చూపులు తిప్పుతాడు.




గాజు గోళాలు రంగురంగులవి గదిలో గనక వెదజల్లితే, వాటి చప్పుడుకి, రంగులకి ఆ పిల్లవాడు ఆకర్షితుడై తన కళ్ళు వాటివైపు తిప్పుతాడు.


సబ్బు నీళ్ళతో బుడగలు చేసి ఊదండి. పిల్లవాడు వాటికి ఆకర్షితుడై, వాటిని పట్టుకోవడం కోసం చేతులు చాపుతాడు. ఇది గనక, పగటిపూట వెలుతురులో చేస్తే ఆ బుడగ వెలుతురును పరావర్తనం చెందిస్తుంది.

ఇంకో ఆసక్తికరమైన చర్య ఉంది. ఒక ఎలాస్టిక్‌తాడుకి డిస్కోబాల్ కట్టి వ్రేలాడ తీసి, దానిమీద ఓ వెలుగు కిరణం పడేట్టు చేస్తే పిల్లవాడు దానివెంట తన చూపులు మరలుస్తాడు.






- "లాగే ఆటబొమ్మ" "తాడుతో లాగే రైలు బండి" ఈ విషయంలో సహాయపడతాయి.
- షాపుల్లో దొరికే మాజిక్ బెత్తాన్ని (ఫైబర్ ఆప్టిక్స్‌తో తయారు చేసినది) తక్కువకాంతి ఉన్న గదిలో కనక నడిపిస్తే అది పిల్లవాడికి చూపులు కదపడంలో సహాయపడుతుంది.
- కాకరవత్తుల్ని, పువ్వొత్తుల్ని అంటించి గుండ్రంగా త్రిప్పితే వాటి వెలుగును చూడడంలో పిల్లవాడు ఆసక్తిని ప్రదర్శిస్తాడు.



- అక్వేరియంలో తిరిగే చేపలు గాని లేదా పిల్లలు స్నానం చేసే తొట్టెలో తిరిగే నకిలీ చేపబొమ్మలుగాని పిల్లల్లో ఆసక్తి కలిగిస్తాయి. అతడు వాటిని పట్టుకోడం కోసమని వాటివైపు చూసి కదలుదాడు.
- కాగితంపై పెద్దబ్రష్‌తో ఆకర్షణీయమైన రంగుతో గీత గూస్తూ వున్నప్పుడు పిల్లవాడు మిమ్మల్ని చూసేలా చేయండి.
- మీ చేతులకి రకరకాల రంగు వేసుకుని వాటిని పిల్లలముందు కదిలిస్తే పిల్లవాడు వాటిని కళ్ళు అటూ ఇటూ కదుపుతూ (తల అటూ ఇటూ త్రిప్పుతూ) చూస్తాడు.



- పిల్లల్లో ట్రాకింగ్ చేయించడం కోసం - ఇంట్లోనే యో-యో తయారు చేయండి లేదా రడీమేడ్ యో-యోని బజార్లో కొని వాటిలోపల రంగురంగుల కాగితాలు చుట్టి వాటిని పైకి క్రిందికి ఎగరెయ్యండి.
- బంతిని బౌన్సింగ్ లేక పైకి క్రిందికి విసిరెయ్యడం చేస్తే అది కూడా ఒక ఆసక్తికరమైన క్రియాకలాపంగా రూపు దిద్దుకుంటుంది.











# నేత్ర సంపర్కం







# నేత్ర సంపర్కం

(చూపులు పరస్పరం కలవడం)

## ప్రస్తావన

సామాజికీకరణలో ప్రధానమైనది సంచార సామర్థ్యం. క్రియాశీలంగా ప్రభావం కలిగించే సంచారం (కమ్యూనికేషన్) కోసమని పరస్పరం తమలో భావాలను సంప్రేషించే వ్యక్తుల మధ్య, నేత్ర సంపర్కం ఏర్పడాలి. పిల్లవాడికి తన తల్లితో, క్రియాశీలమైన పరస్పర చర్యల నిమిత్తం, చూపులు ఒకటిగా నిలవడం అనేది మొదటి మెట్టు. తల్లి చిందించే చిరునవ్వే పిల్లవాడిలో ఉత్సాహాన్ని, ఆసక్తిని పెంచి, ఇదే పరిస్థితిలో వాడి ప్రతి క్రియను నిర్ధారిస్తుంది.



## చూపుల కలయిక ప్రాముఖ్యత

- ఇది మౌలికమైన సంచార సామర్థ్యాలను నేర్చుకోడానికి సహాయ పడుతుంది.
- ఇది మనుషులతో ప్రయోజనకరమైన అర్థవంతమైన సంభాషణ చేయడానికి దోహదం చేస్తుంది.
- ఇతడు దృష్టిని ఆకర్షించడంలో సహాయపడుతుంది.
- ఇది అనుకరించడానికి, తనకంటూ ఒక గుర్తింపు పొందే సామర్థ్యం పెంపొందించుకోవడంలో తోడ్పడుతుంది. ఇది స్నేహితుల్ని ఏర్పరచుకోడంలోను, మంచి సామాజిక సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోడంలోను చాలా ప్రాముఖ్యం వహిస్తుంది.
- ఈ పునర్నివాస విధానం పెద్దలు మరియు చుట్టుప్రక్కల ఉండే ఇతర వ్యక్తుల ద్వారా ప్రతిక్రియలు వెల్లడంచే వాటి ఆధారంగా సావర్థ్యాన్ని మెరుగు పరచడానికి కూడా సహాయపడుతుంది.
- తన సంరక్షకులతో పిల్లవడి దృఢమైన సామాజిక, భావాత్మక బంధాన్ని ఏర్పరచడంలో సహాయపడుతుంది ఇదే వాడి భావి జీవితంలో వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేందుకు దోహదపడుతుంది.





- పిల్లవాడి ముఖం దగ్గరగా మీ ముఖం పెట్టండి.
- పిల్లవాడి దృష్టిని ఆకర్షించడానికై అధికంగా మౌఖికమైన సంకేతాలు చేయండి.

**ఈ క్రియాకలాపాల్లో ఏదైనా ఒకటి చేయడానికై ప్రయత్నించండి.**

- మీ పిల్లవాడితో సంభాషిస్తున్నప్పుడు బాగా మెరుస్తూ ఉండే ఎర్రని తిలకం బొట్టు పెట్టుకోండి, మెరిసే లిప్‌స్టిక్ రాసుకోండి మరియు కంటి లోతు మరింతగా చేయడానికై కాటుక పెట్టుకోండి.
- మెరిసిపోతూ ఉండే కార్టూన్ మాస్క్‌ను ధరించి పిల్లవాడితో దాగుడు మూతల ఆట ఆడండి.




- పిల్లవాడి దృష్టిని ఆకర్షించేందుకు మీ ముఖానికి ఆకర్షణీయమైన, మెరుస్తూ ఉండే రంగులు వేసుకొండి.
- పిల్లవానితో మాట్లాడేటప్పుడు రకరకాల గొంతులతో మాట్లాడుతూ మొహంలో వేర్వేరు భావాలను ప్రకటించండి.





## సాధారణ అంశాలు

- ప్రారంభిక దశలో దీర్ఘకాలము వరకు పిల్లవాడు నేత్ర సంపర్కం వికసింప చేసుకోలేడు. పిల్లవాడు అప్పుడప్పుడు అటు ఇటు చూడడం సామాన్యమైన విషయమే.
- మీ ముఖము కాకుండా పిల్లవాడు ఏదైనా వేరే వస్తువుపై ఆసక్తి చూపినట్లయితే ఆ వస్తువును మీ ముఖమునకు దగ్గరగా ఉంచండి.
- ప్రతిరోజు జరిపే క్రియాకలాపాలతో పాటు అనగా భోజనం చేయించేటపుడు కాని లేదా స్నానము చేయించే సమయాలలో ఈ క్రియాకలాపాలను చేయడానికి ప్రయత్నించండి.



- పిల్లవాడిని ఖాళీగా ఉంచకూడదు. పిల్లవాడు మేల్కొని ఉన్నంత సమయాలలో పనిలో నిమగ్నమై ఉండేలా చూసుకోవలెను. అతనికి సరిపోయినంత ప్రేరణ కల్గించండి.
- మీకు ఏదైనా పని ఉన్నట్లయితే, పిల్లవాడు మిమ్మల్ని చూడగల్గినంత దూరములో కూర్చుండబెట్టండి. మీరు చేసే పనులను అతనికి వివరిస్తూ ఉండండి.


## నేత్రసంపర్కము మెరుగుపడుటకు చేయు క్రియాకలాపాలు:

### ఇలా మొదలు పెట్టండి:

- పిల్లవాడు ఎక్కడైతే కలతపడని పరిసర ప్రభావాల ప్రేరణకు లోనుకాకుండ ఉండగలడో అతనిని పడుకోబెట్టి లేదా కూర్చుండబెట్టే స్థితిలో ఉంచండి. పిల్లవానితో మాట్లాడడానికి శ్రేష్ఠమైన స్థితి కూర్చుండబెట్టుట కనుక అతనిని కూర్చోబెట్టండి.
- తలను మధ్యరేఖలోనే నిలకడగా ఉండే స్థితి కాపాడుటకు ప్రయత్నించండి.



- సర్కస్‌లో జోకర్‌లాగా పెద్దదిగా ఉండే ఎ(రముక్కును అమర్చుకోండి.
- స్థానిక సంతల్లో దొరికే రంగుల పెద్ద(ఫేము ఉన్న ఫాన్సీ కళ్ళజోడు కొని ధరించండి.
- రెక్కలు, మెరుస్తూ ఉండే ఫాన్సీ గడ్డి, కాగితాలు, లేదా రంగు రంగుల కృత్రిమ శిరోజాలు ధరించండి.
- మెరిసే పౌడర్‌ను మొహానికి పూసుకోండి. కాంతి మీ మొహంపై పడుతూ మెరిసేలా వెలుగులో కూర్చోండి.
- పిల్లవాడు మీ ముఖం వైపు చూస్తున్నప్పుడు మెల్లిగా మీ తలవైపు, నోటితో సైగ చేస్తూనే (ప్రక్కకు జరగండి. ఇలా చేస్తున్నా పిల్లవాడు మీ ముఖం వంకే చూస్తూ ఉండే విధంగా చేయండి.





- పిల్లవాణ్ణి మీ వొళ్ళో కూర్చోబెట్టుకుని ఆటలాడే సమయాన్ని మరింత ఆసక్తికరంగా చేయండి. పిల్లవాడు, సంరక్షకుడూ ఎదురు బదురుగా ఉండేట్టుగా మీ వొళ్ళో కూర్చోపెట్టుకుని, వాడి చేతుల్ని పట్టుకోండి. లేదా వాణ్ణి దగ్గరకు తీసుకుంటూ గుండ్రంగా తిప్పండి. వాడు మీ నుండి తన చూపులు మరో వైపుకి తిప్పగానే, వాణ్ణి కిందకు దింపేస్తున్నట్టుగా ఉత్తిత్తుగా, అభినయించండి. నర్సరీ గీతాలు కొన్ని పాడండి, పిల్లవాణ్ణి ఆ పాటలకు అనుగుణంగా తిప్పుతూ ఉండండి.
- మీ జుట్టుగనక పొడవైందిగా ఉంటే దాంతో మీ మొఖాన్ని కప్పేసుకోండి లేదా మీ కళ్ళనూ, మొహాన్ని చేతి వేళ్ళతో మూసెయ్యండి.
- పిల్లవాడి దృష్టిని ఆకర్షించడం కోసం వాడితో నవ్వుతూ మాట్లాడండి. మాట్లాడేటప్పుడు మధ్య మధ్య కొంత వ్యవధి ఇవ్వండి. అయితే ఈ వ్యవధి చాలా ఎక్కువ సేపు ఉండగూడదు, ఎందుకంటే సహజమైన కుతూహలం వాణ్ణి అకస్మాత్తుగా ఆగిపోయిన ధ్వని ప్రేరకం వైపు ఎందుకు ఆగిందో అని చూడ్డానికి ప్రేరణ కలిగించాలి.

**ఈ క్రింది ప్రయత్నాలను కొనసాగించండి.**

- పిల్లవాడు, సంరక్షకుడూ పరస్పరం ఒకర్నొకరు చూసుకునేట్టుగా వాళ్ళిద్దర్నీ సమాంతరంగా ఉంచండి.
- ఒక్క క్షణం కూడా సంరక్షకుని మొహంపై నుండి పిల్లవాని చూపులు తొలగకుండా ఉండేట్టుగా ప్రోత్సహించండి.
- పిల్లవాడు ఏదైనా ఒక క్రియాకలాపం పట్ల తగినట్లుగా, నిరంతరంగా ప్రతిక్రియ వ్యక్తపరచలేక పోవచ్చు.
- మొదటి ప్రయత్నంలో పిల్లవాడు క్రియాకలాపం పట్ల ఆశించినట్లుగా తగిన రీతిలో ప్రతిక్రియ వ్యక్త పరచలేక పోవచ్చు. అయినప్పటికీ, ఆ క్రియా కలాపాన్ని మళ్ళీ మళ్ళీ చేస్తూ ఉండండి.









# స్వీయ అవగాహన





# స్వీయ అవగాహన

## ప్రస్తావన

స్వీయ అవగాహన అంటే తనపట్ల తనకు ఒక అవగాహన లేదా తన శరీరంపట్ల జాగరూకుడై ఉండడం అని అర్థం. శరీరం యొక్క ప్రతికలు మన స్వీయ జాగరూకతకు సంబంధించిన అంశంగా అనుకోవచ్చు. పిల్లవాడు మన స్వీయ జాగరూకతకు సంబంధించిన అంశంగా అనుకోవచ్చు. పిల్లవాడు తన శరీర అవయవాల్ని అంటే వేళ్ళని, వేలిచివర్ల గురించి తెలుసుకోవడం ప్రారంభించినప్పుడు అతడు తన గురించికూడా అవగాహన చేసుకోవడం మొదలు పెడతాడు. తన శరీరంలో వేరువేరు అవయవాలున్నాయని, వాటికి పరస్పరం సంబంధం ఉందని, అవి ఆటబొమ్మల్లాగా, ఇతర వ్యక్తుల్లాగా మాయం కావని, తన నుండి దూరం కావని తెలుసుకోవలసి వస్తుంది. అతడు తన శరీరంలోని అవయవాలను చూడ్డం ప్రారంభించినప్పుడు, వాటిని విభిన్న ఉద్దేశ్యపూర్ణమైన క్రియాకలాపాల నిమిత్తం ఉపయోగించవచ్చుననే అవగాహన కలుగుతుంది. సాధారణ బాలుడు మూణ్ణెల్ల వయసులోనే తన చేతుల వంక చూసుకోగలుగుతాడు. ఇది స్వీయ అవగాహన వికాసానికి చెందిన మొదటి మైలు రాయిగా తలచవచ్చును. పిల్లవాడు తన కంటి చూపు సమస్య కారణంగా ఎప్పుడైతే స్వతంత్రంగా ఈ క్రియా కలాపాలు నిర్వహించలేడో, అప్పుడు తనగురించి, తన పరిసరాల గురించి అతను పూర్తిగా తెలుసకోలేడు. అతడు, తనూ స్వయంగా ఆడుకోవడంలో ఆసక్తి కనపరచడు సరికదా, తనతోటి పిల్లవాళ్ళతో ఆటలాడడంలో కూడా ఆసక్తి చూపించడు.



## స్వీయ అవగాహన యొక్క ప్రాముఖ్యత:

క్రింది విషయాల పట్ల అవగాహన కలిగించుకునే విషయంలో ఇది సహాయపడుతుంది:

- అతడి తన శరీరం మరియు వివిధ శరీరావయవాలు.
- అతడి శరారావయవాలు పరస్పరం తెలుసుకునే విషయంలో సహాయ పడుతుంది.
- వివిధ రకాలుగా నడిచే, కదిలేటప్పుడు అతడు తన శరీరంతో ఏం చేయగలడు?



- పిల్లవాని శరీరము వేరేవారితో ఆనుకోకుండా ఉండవలెను.
- వేరు వస్తువులు ఒకదానికి ఒకటి ఎంతవరకు సంబంధము కల్గి ఉన్నాయి.
- వేరే వ్యక్తులు మరియు అతని గురించి వారు ఏమి అనుకుంటారు.
- అతను తన చుట్టూ ఉండే ప్రపంచంలోని వ్యక్తులు లేదా వస్తువులను తన ఏడుపు, మాటలు లేదా తన చేతులు ఉపయోగిస్తూ ఎలా ప్రభావితము చేయగల్గుతాడు.

## సాధారణ అంశాలు:


- పిల్లవానిని ఇంటి అంతటిలో తిప్పండి మరియు అతనికి వేర్వేరు స్థితులను అనుభవించేలా అవకాశము కల్గించండి.
- పద్యాలు, గీతాలు పాడుతూ పిల్లవానితో ఆటలు ఆడండి. పద్యాలు పాడుతూ ఒళ్ళంతా కదిలిస్తూ అనగా ఎగురుతూ అతనిని ఒడిలో ఎత్తుకొని మాటిమాటికి ఊపుతూ ఉండండి.

## స్వీయ అవగాహన మెరుగుపడుటకు క్రియాకలాపాలు:


- పిల్లవాడి కాళ్ళు, చేతులపై గాలి ఊదండి. దీనివలన అతనికి తన శరీరభాగములను గురించి అవగాహన కల్గును.



- పిల్లవాడి శరీరమంతటా గిలిగింతలు చేయండి.
- పిల్లవాడికి స్నానము చేయించేటప్పుడు, బట్టలు తొడిగేటప్పుడు, భోజనం వగైరా చేయించేటప్పుడు నోటితో కూతలు కూస్తూ ఉండండి.
- బేబీ బ్రష్, దూది లేదా ఇంట్లో ఉన్న వెల్వెట్, సిల్క్, ఉన్ని మొదలైన వస్తువులతో పిల్లవాడి శరీరమంతటా సున్నితంగా బ్రష్ చేయండి.
- పిల్లవాని పాదాలు చేతులవరకును, నోటివరకును తెస్తూ ఆటలాడండి. దీనితో అతనికి తన శరీరము గురించి అవగాహన కల్గును.
- పిల్లవాని శరీరభాగాలను అతని చేతులతో తాకిస్తూ ఈ ప్రక్రియ రిపీట్ చేయండి.
- పిల్లవాని ఒంటిపై బేబీ సుగంధ తైలము లేదా బేబీ పౌడర్‌తో సున్నితముగా మసాజ్ చేయండి. దీనితో అతనికి తన శరీరముపై పడే రకరకాల వత్తిడి గురించి అవగాహన కల్గును.



- అతడి చేతులకు, కాళ్ళకు గజ్జలు, రంగు రంగుల రిబ్బన్లు, మేజోళ్ళు తొడగండి.
- అమ్మాయి అయిన పక్షంలో పరస్పరం వ్యతిరేకమైన రంగుల గాజులు మొ॥ తొడగండి.
- అతడి కాళ్ళ వేళ్ళ మధ్యన టార్చి వెలుగు పడేలా చేయండి.
- ఆ అమ్మాయి చేతిని మీ చేతుల్లోకి తీసుకుని 'అబ్బ నీచేతులు చాలా అందంగా ఉన్నాయ్' అనండి. తర్వాత వెంటనే ఆమె చేతుల్ని మీ చేతుల్తో మూసేసి, 'నీ చేతులేమయ్యాయి' అని అడగండి.
- ఆమెకు/అతనికి బట్టలు తొడుగుతూ షర్ట్ క్రింద/ప్యాంట్ లోపల ఏ అవయవం ఉందో చెప్పండి.
- పాప మొఖం గుడ్డతో కప్పండి లేదా కాళ్ళను దుప్పటి క్రింద కప్పేసి ఉంచండి తరువాత అది తొలగించి ఆమె ఏ అవయవాల్ని కప్పేసారో చెప్పండి. దీన్ని అతిగా వర్ణించి చెప్పండి. పాప అద్దంముందు నిలబడి తనని తాను చూసుకుంటున్నప్పుడు ఈ క్రియను పునరావృత్తం చేయండి.
- పాప మొఖంపైన చాలా మందంగా మేకప్ చేయండి. లేదా ఇతర రకములైన మెరిసే టోపి, పెద్ద ఫ్రేము ఉన్న కళ్ళజోడు పొడుగైన మెరిసే రిబ్బన్, రబ్బర్‌బ్యాండ్ లేక హెయిర్ బ్యాండ్ లేక మిగతా అన్ని వస్తువుల్ని ఉపయోగిస్తూ ఆమెను అద్దం ముందు కూర్చోబెట్టండి. ఆ వస్తువుల పేర్లు చెప్తూ ఆమె బుగ్గల్ని, పొట్టనీ నిమరండి.






- అతని వంటిపై నీళ్ళు జల్లి, దీనికెలా అతను స్పందిస్తాడో గమనించండి. అతడు ఆనందపడితే, మిగతా శరీరావయవాలపైన కూడా నీళ్ళు చల్లండి. ఒకవేళ అతను/ఆమె గనక ఇష్టపడకపోతే ఈ క్రియాకలాపాన్ని ఆపెయ్యండి.


- స్నానం చేయించేటప్పుడు, సబ్బు, నూనె, నీళ్ళు ఉపయోగించే సమయంలోనూ ఆయా శరీరావయవాల పేర్లు తెలపండి.

- పిల్లవాడి ఎదురుగా, అతను తినేటప్పుడు, ఆడేటప్పుడు అలంకరించుకునేటప్పుడు, రొటీన్‌గా చేసే ఇతరమైన పనులు చేసేటప్పుడు ఒక అద్దం ఏర్పాటుచేయండి. అద్దంలో చూడమని నోటితో ఆజ్ఞాపించండి.





సూచన : తన చేతుల పట్ల అవగాహన కలిగి వాటిని ఉపయోగించుకునేటప్పుడూ మరియు కన్ను చేతుల మధ్య సమన్వయంపై, రాబోయే అధ్యాయంలో విస్రృతంగా చర్చించడం జరుగుతుంది.








# అనుకరణ



# అనుకరణ

## ప్రస్తావన

అనుకరణ అనేది ఒక కళ. ఇది అభివృద్ధి చెందిన సామాజిక మరియు సంచార విషయాల్లో నైపుణ్యం కోసం పిల్లవాడికి అవసరం పిల్లవాడు 9వ నెలలో ప్రవేశించి అమ్మానాన్నల భావాల్ని అనుకరించడం మొదలు పెడతాడో, అప్పుడు వివిధ భావాల్ని వ్యక్త పరుస్తూ రోమాంచితుడౌతాడు(ఎంతో పులకరించిపోతాడు). ఇది చూసి అమ్మగాని లేక సంరక్షకుడుగాని ఈ క్రియాకలాపాల్ని మెచ్చుకుంటారు. కాని పిల్లవాడు, తాను మూడో నెలలోకి వచ్చేసరికి అనుకరించే ఈ కళలో సామర్థ్యం సంతరించుకుని సామాజిక చిరునవ్వు మొదలు పెడతాడు. వ్యక్తీకరణలు, ప్రయత్నాలు, పనులు మరియు భాషను అనుకరించడం అనేది పిల్లవాడికి ప్రధానంగా



సంరక్షకుని నుండి అంటే తల్లినుండి సంక్రమిస్తాయి. మానవ జీవితంలో అనుకరణ అనేది ఒక ఉపయోగకరమైన సామర్థ్యం. సంచారం, సామాజికత మరియు మన వృద్ధి పొందే వ్యక్తిత్వ విశేషాలను సర్వ ప్రథమంగా అమ్మానాన్నల నుండి, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ళ నుండి మనం నేర్చుకుంటాం. పిల్లవాడు, చూపులను కలపలేని స్థితిలో ఉన్నా లేక పనులు చేయలేకపోయినా, తన చుట్టూ ఉన్న వారి మొహాల్లోని భావాల్ని అర్థం చేసుకోలేకపోయినప్పుడు అతడు అనుకరణ సామర్థ్యం లేనివాడని అర్థం.



## అనుకరణ యొక్క ప్రాధాన్యత:

- పిల్లవాడు చక్కగా సంభాషణ చేసేవాడిగా మారడంలో అనుకరణ సహాయపడుతుంది..
- పిల్లవాడు తను అంగీకరించిన సామాజిక క్రియాకలాపాలు నేర్చుకోడానికి, వాటి అర్థం గ్రహించడానికీ దోహదపడుతుంది.
- పిల్లవాడు పరిసరాలు/ వాతావరణంతో పోటీపడటానికి కావలసిన మార్గాలు నేర్పడంలో ఇది సహాయం అందిస్తుంది.
- భాషా వికాసానికి మూలాధారం ఇదే.

## అనుకరణ సామర్థ్యాలను సంస్కరించేందుకై క్రియాకలాపాలు

- మీరు చేసే పనుల్ని అనుకరించడానికై పిల్లవాణ్ణి ప్రోత్సహించాలి. కాబట్టి పిల్లవాణ్ణి మీదగ్గరగా అంటే మీ వొళ్ళోనే అంటే మీ ఇద్దరి ముఖాలు ఎదురు బదురుగా వచ్చేట్టు కూర్చోబెట్టుకుని, మొహంలో విభిన్న హావభావాలు ప్రకటించండి. పిల్లవాడితో ఆసక్తికరంగా మాటలు కొనసాగిస్తూ ఉండండి.

- కథలు చెప్పడం లేదా చదివి వినిపించడం, జంతువులు పక్షుల అరుపుల్ని అనుకరించే ప్రయత్నం చేయడం, ప్రతి భావానికి తగ్గట్టుగా ముఖ కవళికలు మార్చడం చాలా ఉపయోగంగా ఉంటాయి. మధ్య మధ్యలో ఆగి పులి ఎలా గర్జిస్తుంది లేదా పక్షి ఎలా ఎగిరిపోయింది మొ॥ పిల్లవాణ్ణి అడగండి.

- పాటపాడుతూ దానికి అనుగుణంగా హావభావాలు వ్యక్తం చేస్తూ, కాళ్ళూ, చేతులూ కదలిస్తే పిల్లవాడు తేలికగా అనుకరణ అర్థం చేసుకుని నేర్చుకుంటాడు.

- అద్దం ముందు నిలబడి చేసే క్రియా కలాపాలు చాలా లాభకరంగా ఉంటాయి. ఎందుకంటే తన హావభావాల్ని అతడే స్వయంగా అనుకరిస్తాడు. కాబట్టి పిల్లలకోసం దీన్ని మించిన మరో మార్గం లేదు.

- పిల్లవాడికి ఆకలి లేక, దాహం వేస్తే మీరూ అలా అనుకరిస్తూ అతనేం తాగాలని లేక తినాలని అనుకుంటున్నాడో అడగండి.



మీరు ఇంట్లోకి ప్రవేశించినప్పుడల్లా పిల్లవాడికి గుడ్ మార్నింగ్ అనో, హలో అనో, నమస్తే అనో చెప్తే వాడుకూడా మిమ్ములను అనుకరిస్తాడు. అతడు గుడ్ మార్నింగ్ అని చెప్పే ప్రతి ప్రయత్నాన్ని మీరు ప్రోత్సహించండి.









చూపు మరల్చడం






# చూపు మరల్చడం

## ప్రస్తావన

ఒక వస్తువును చూడడం, తిరిగి దానినుండి తన దృష్టిని మరల్చి మరో వస్తువుపై చూపులగ్నం చేసే క్రియ లేదా సామర్థ్యాన్నే చూపు మరల్చడం అంటారు. చూపు నిలపడం, వెదకులాడడం, దృష్టి కలపడం వంటివి ఏ పిల్లవాడిలో చక్కగా ఉంటాయో వాడు సామాన్యంగా ఇటువంటి చూపు మరల్చే సామర్థ్యాన్ని తేలికగా పొంది ఉంటాడు. కాని ఈ సామర్థ్యం పొందడంలో సమస్య లేర్పడిన వారికే ఈ చూపు మరల్చగలిగే శక్తి లోపిస్తుంది. పెద్దవాళ్ళతో సంభాషించడం లేదా వారికి తన మాటలు చెప్పడం మరియు వాతావరణంలో



హఠాత్తుగా సంభవించే మార్పులు గ్రహించడానికి ఈ దృష్టి (చూపులు) మరల్చే సామర్థ్యం పిల్లవాడికి చాలా ప్రధానం. పిల్లవాడు ఒక వస్తువునుండి రెండో వస్తువు పైకి తన చూపు మరల్చడం కోసం ఒక దృష్టి క్షేత్రంలోనే కాక, దూరంలో ఉన్న దాని నుండి దగ్గరగా ఉండే దానిపైన కూడా చూపు మార్చాల్సి ఉంటుంది. కన్నెత్తి చూడడమో లేక దృష్టి మార్చడమో చేయాలనుకుంటే స్కానింగ్ మరియు ట్రాకింగ్ అనేవి మౌళిక సామర్థ్యాలు అని గమనించాలి.






## చూపు మరల్చే(దృష్టి మార్చే) క్రియయొక్క ప్రాధాన్యత

- ఎవరి కళ్ళల్లోకైనా చూస్తూ మాట్లాడడం అనేది ఆ సంభాషణను బోరింగ్‌గా మారుస్తుంది. అందువల్లే మాట్లాడేటప్పుడు మన చూపు ఆ వ్యక్తి శరీరంలోని ఒక భాగం నుండి మరో భాగం పైకి ప్రసరిస్తుంది లేదా మనం ఒక వ్యక్తిని చూస్తూనే సహజంగా మరోవ్యక్తిని కూడా చూడ్డం మొదలుపెడతాం.
- చూడడం అనేది మరింత అర్థవంతంగా మారుతుంది.
- చూపు మరల్చడం ద్వారా రెండు వస్తువుల్ని పోల్చడం కూడా చేయవచ్చును.
- చూపు మరల్చే క్రియ మనల్ని వాతావరణం పట్ల మరింత జాగరూకులమై, అప్రమత్తులమై ఉండేట్టుగా చేస్తుంది అంతేకాక మార్పుల్ని వెంటనే గమనించడానికై ప్రేరేపిస్తుంది. దీనివల్ల మనం క్రియ చేయడానికి సిద్ధపడి ఉంటాం.
- పిల్లవాడు బొమ్మని దాని నేపథ్యం నుంచి వేరుగా చూసేట్టు చేసి రెంటిమధ్య ఉన్న భేదం గుర్తించడంలో సహాయ పడుతుంది. ఇది లోతైన ప్రత్యక్ష అవగాహనకు సంబంధించిన ప్రారంభిక అభివృద్ధిని సూచిస్తుంది.


## చూపు మరల్చే క్రియలో అభివృద్ధి

- పిల్లవాడికి హాయిగా అనిపించే క్రియాకలాపాన్నే ప్రారంభించండి, అతనిలో ఆసక్తిని పెంచే బొమ్మే ఇవ్వండి. ఆ బొమ్మని మీ ముఖం దగ్గరగా పెట్టుకుని దాని గురించి పిల్లవాడితో సంభాషిస్తూ, వాడు మీ ముఖాన్ని, బొమ్మని చూస్తున్న సమయంలో మెల్లిగా బొమ్మని దూరంగా పెట్టండి కాని పిల్లవాడి దృష్టిని, ఆదృష్టి కదలికల్ని గమనిస్తూ ఉండండి. అతని దృష్టి మరీ నెమ్మదిగానూ కాక, మరీ తీక్షణంగా కాక, మధ్య మార్గంలో కదుల్తూ ఉండాలి. పిల్లవాడికి మీలో ఆసక్తి పెరగడం కోసం, ఆటబొమ్మని వర్ణిస్తూ, ఆ సమయంలోనే దాన్ని మీ ముఖం దగ్గర నుండి తొలగించేటప్పుడు మీ చేతివేలు ఉపయోగించండి.
- పిల్లవాడి వేలు పట్టుకుని ముందు ఒక చేత్తోనూ, ఆ తర్వాత రెండు చేతుల్తోనూ డ్రమ్ వాయించండి. మెల్లిమెల్లిగా వాడి ఒక చేతిని డ్రమ్ మీద నుండి తీసేసి గంట ఉన్న వైపుగా తీసుకుని వెళ్ళి గంట, డ్రమ్ రెండూ, ఒకదాని తర్వాత మరొకటి మారుస్తూ వాటిని మ్రోగించమని చెప్పండి. అమ్మ/నాన్న కూడా ఇదే క్రియా కలాపం చేయవచ్చును. నోటితో ధ్వనులు చేస్తూ పిల్లవాణ్ణి క్రమంగా, గంట-డ్రమ్ము ఒక దాని తర్వాత మరోదాన్ని చూడమని ప్రోత్సహించండి.
- పిల్లవాడితో ఇద్దరు వ్యక్తులు మాట్లాడేటప్పుడు త్రికోణాకారంలో వారు కూర్చునేట్టుగా ఏర్పాటు చేస్తే పిల్లవాడు వాళ్ళిద్దరినీ తేలికగా చూడగలడు. మీరు ఇద్దరూ పిల్లవానితో మాట్లాడే సమయంలో అతను శారీరకంగానూ, మౌఖికంగానూ పనిలో నిమగ్నుడై మీ ఇద్దరిని మార్చి మార్చి చూడమని చెప్పండి.



- ఒకరినుండి మరొకరికి బంతి విసిరేస్తూ - లేదా 'ఇటువెయ్యి, అటువెయ్యి, పట్టుకో' అంటూ పిల్లవాడి చూపులు నిరంతరం అటూ ఇటూ మారేట్టుగా చూడండి.


- గోడమీద ఏదైనా ఓ చుక్క దగ్గర టార్చ్ వేయండి. తరువాత రెండో బిందువు దగ్గర వేసి మార్చే కాంతిని, ఆ బంధువుల్ని, సరిగ్గా చూస్తున్నాడో లేదో గమనించండి. దీనికోసమని రెండె టార్చిలైట్లు కూడా ఉపయోగించవచ్చు.





- రెండు కార్డులపైన రెండు బొమ్మలు వేయండి. ఒకదాన్ని పిల్లవాడి దగ్గర రెండోదాన్ని గోడపైన ఏర్పాటు చేసి వాణ్ణి ఆ రెంటినీ పోలుస్తూ, వాటిని చూడమని చెప్పండి.

- గదిలో దీపం ఆర్పేయండి. మీ ముఖం దగ్గరగా ఒక టార్చి వెలిగించండి. టార్చి స్విచ్ ఆఫ్ చేసిన తర్వాత కరెంట్ దీపం వెలిగించండి. ఈ క్రియను నిరంతరంగా చేస్తూ ఉంటే పిల్లవాడు ప్రేరకాన్ని వంతులవారీగా, ఆగి ఆగి చూడడం నేర్చుకుంటాడు. తన దృష్టిని ఒక దాన్నుండి మరోదాని వైపు మరలిస్తూ ఉంటాడు.









# కన్ను- చేతుల మధ్య సమన్వయం








# కన్ను- చేతుల మధ్య సమన్వయం

ప్రస్తావన


కళ్ళను చేతుల్ని ఒక సమన్వయాత్మక రూపంలో ఉపయోగంలోకి తెచ్చే సామర్థ్యం ఇది. ఏదైనా వస్తువును చూస్తూ, దాని దగ్గరకు చెయ్యిని చాచడం అనేది అన్నిటికన్నా మొట్టమొదటి సామర్థ్యం పిల్లవాడిలో, ఆ వస్తువు మీద కాంతిని ప్రసరించేట్టు చేయడం, చూపు వెదకులాడేట్టు చేయడం మరియు గురుత్వాకర్షణకు విరుద్ధంగా తన చేతిని జరపడం వంటి సామర్థ్యాలు ఉండాలి. కన్ను చేతుల సమన్వయం అనేది ఒక జటిలమైన సామర్థ్యం దానికి కారణమైన వస్తువు దిశగానూ, దాని దగ్గరకు చేరి, దాన్ని పట్టుకోవాలని చూస్తూ ఉంటారు. పిల్లవాడు నాలుగు నెలల వయస్సు వచ్చే సరికల్లా చేతుల్ని కదిపే ప్రక్రియతో బాటుగా వస్తువును చేరే తీరాలి. తన చేతుల్ని చూడగలుగుతూ 3 నెలల వయసు వచ్చిన వెంటనే, అతనిలో ఈ క్రియాకలాపానికి పునాది వేస్తారు.



## కన్ను చేతుల సమన్వయం యొక్క ప్రాముఖ్యత:-

- ఈ క్రియాకలాపం పిల్లవాణ్ణి తన భావిజీవతంలో ఎన్నో దైనందిన కార్యాలు నిర్వర్తించే విషయంలో స్వయం సామర్థ్యాల వలె సహాయ పడుతుంది.
- వస్తువుల దగ్గరకు వెళ్ళి, వాటిని పట్టుకుని, వాటి ఆకారం, తాపక్రమం మరియు ఇతర భౌతికమైన గుణాల్ని వాళ్ళు తమ అనుభవంలోకి తెచ్చుకుంటారు.
- ఇది అందమైన మోటార్ నైపుణ్యాల వికాసానికి తోడ్పడుతుంది.(వివిధ క్రియా కలాపాల కోసమని చేతుల్ని, వేళ్ళని ఉపయోగిస్తూ)
- ఇది సంజ్ఞానాత్మక వికాసం నిమిత్తం అన్నిటికన్నా అగ్రగామిగా ఉంటుంది.





## సాధారణ అంశాలు

- ఈ భాగాన్ని రెండు ఉపభాగాలుగా విభజించడం జరిగింది. చేరడం, పట్టుకోడమనే వికాసానికి ముందు, చేతులకు సంబంధించిన అవగాహన అలవర్చుకోవాల్సి ఉంటుంది. వాటికో క్రమ పద్ధతి సమకూర్చడం జరుగుతుంది. కాని క్రియాకలాపాలు వెంట వెంటే ప్రారంభించబడతాయి.

కన్ను-చేతుల సమన్వయంపై ఓ సూచన(నోట్)

కన్ను చేతుల సమన్వయం అనేది పిల్లవాడి అభివృద్ధికి సంబంధించిన భావకతా మోటార్ విధానానికై ఓ చక్కని ఉదాహరణగా చెప్పవచ్చును(సెన్సర్ మోటార్ ప్యాటర్న్ ఆఫ్ డెవలప్‌మెంట్) ప్రత్యేక మోటార్ ప్రతిక్రియను కార్యాచరణలో పెట్టడం నిమిత్తం ఇది సంపూర్ణ భావుకతా విధానం యొక్క ప్రాధాన్యత మీద ఎక్కువ మొగ్గు చూపుతుంది.

**కన్ను-చేతుల సమన్వయ విషయంలో ఉండే విభిన్న అంశాలు, వాటిపేర్లు ఇలా ఉంటాయి.**

- చేతికి సంబంధించిన అవగాహన
- చేరడం.
- పట్టుకోడం
- వదలి పెట్టడం
- రెండు పక్షాల హస్త సమన్వయం

సుమారుగా మనిషి దైనందిన క్రియాకలాపాలన్నింటిలోనూ ఈ కన్నూ చేతుల సమన్వయం అనేదాని అవసరం ఎంతైనా ఉంటుంది. ఉదాహరణకి, అలంకరించుకునేటప్పుడు, గుండీలు పెట్టుకోడానికీ, బూట్లలేసులు కట్టుకునేవేళ, ప్యాంట్ షర్టులను క్రిందికి పైకి లాక్కునేటప్పుడూ, తలదువ్వుకోడానికీ, ప్యాంట్ జిప్పింగ్ వేసుకోడం మొ॥ వాటిన్నటి కోసం మనకు కన్ను చేతుల మధ్య సమన్వయం అనేది చాలా అవసరంగా ఉంటుంది.

అలాగే ఆటలు మరియు విరామ సమయంలో చేసే కార్య కలాపాలలో కొన్ని ఆరంభిక సామర్థ్యాలు కన్ను చేతుల సమన్వయాలకు ఆధారభూతంగా ఉంటాయి. అవి ఏమంటే, బంతి విసరడం, చేతు కలపడం, కొట్టడం, పడెయ్యడం, పిండడం, సైగ చేయడం, నోరు ఆడించడం, బిగుసుకుని నడవడం, వేలు చీకడం, ఈడుస్తూ కొట్టడం, గిన్నెలు నింపడం, ఖాళీ చెయ్యడం లాంటివి.




## 1. చేతి అవగాహన పెంచే క్రియాకలాపాలు

- పిల్లవాడి చేతుల్ని, నూనె, పౌడర్ లేక బేబీ లోషన్‌తో మాలిష్ చేయండి.
- వాడి చేతుల మీద బాగా ఊదండి. ఇలా చేస్తే గాలి వేగం వాడి అనుభవంలోకి వస్తుంది.
- మీరు వాడితో మాట్లాడేలప్పుడు, అతన్ని చూస్తూ నవ్వేటప్పుడూ మీ ముఖం దగ్గర మీ చెయ్యిని ఉంచుకోండి పిల్లవాణ్ణి మీ ముఖ కవళికలు, రూపు రేఖలు గమనించనీయండి.
- రకరకాలైన ఆకారాలు, పరిమాణాలూ, సైజులూ, నిర్మాణాలు, రంగులున్న వస్తువుల్ని వాడి చేతిలో పెట్టే ప్రయత్నం చేస్తూ ఉండండి.
- పిల్లవాడి చేతులకి మెరుపు ఉన్న రంగు రిబ్బన్లు, గాజులు, బ్రాస్‌లెట్లు, రిస్టుబ్యాండ్‌లు కట్టండి.
- రిస్టుబ్యాండ్‌లు తయారు చేయడానికై సెలోఫెన్ లాంటి రంగురంగుల అపరావర్తనీయ(డిఫ్రాక్టివ్) వస్తువుల్ని వాడండి.
- ఒకదాని తర్వాత ఇంకోటి అమర్చిన సాధారణం నల్లని, తెల్లని పూసలున్న మూజేతి రిస్ట్‌బ్యాండు పిల్లల్లో ఆసక్తి పెంచుతుంది.
- మెరుపులీనే నేల్ పెయింటు(గోళ్ళరంగు), పారంపర్యంగా వచ్చే గోరింటాకు గనక చేతులకు పెడితే పిల్లల్లో ప్రేరణ కలిగి, వాడు తన చేయిని చూసుకుంటూ ఉంటాడు.
- వేలి బొమ్మల్ని గనక పిల్లల చేతికి తొడిగితే (ఫింగర్ పప్పెట్స్) అవి పిల్లల ఆటల కాలాన్ని మరింత ఆసక్తికరంగా చేస్తాయి.
- పిల్లల అరచేతుల్లో నవ్వు పుట్టించే కార్టూన్ బొమ్మల్ని, మెరిసే పెయింట్‌తో వెయ్యండి లేదా స్కెచ్ గీయండి.
- పిల్లవాడి రెండు చేతుల్ని వాడి కళ్ళముందు వైపుగా తీసుకుని వెళ్ళండి.
- వాడి చేతికి ఫ్లోరోసెంట్ చేతి వాచీలు పెట్టండి. లేదా రేడియం పూసల్తో చేసిన బ్యాండ్స్ తొడగండి.
- ఇంట్లో వాడే ప్రతి వస్తువును వాడితో తాకించండి, మరియు వాటి గురించి తెలుసు కోనివ్వండి.
- క్రియా కలాపాలు చేసే సమయంలో పాటలు పాడండి లేదా చేతుల్లో, భుజాల దగ్గర, చంకల్లో గిలిగింతలు పెట్టండి.
- వాడి వేళ్ళపై రంగుల టార్చ్ వెలుగు పడేట్టుగా లేక వాడి వేళ్ళని వెలుతురుపైన పెట్టిగాని వాడిలోని ఆసక్తిని గమనించండి.
- ఇంట్లోనే ఊలుతో లేక మరే వస్తువుతోగాని తయారు చేసిన, మెరుస్తున్న రంగుల గ్లోవ్స్‌ను వాటి చేతికి ఇవ్వండి.



- పాటలు పాడేటప్పుడు రెండు చేతుల్తో తప్పట్లు కొట్టడం వాడికి నేర్పండి.
- బంతి లేదా బుడగ మీద వాడి రెండు చేతుల్తో, తట్టించి నిమరించండి. ఆ సమయంలో వాటిలోంచి వచ్చే ప్రకంపనల్ని చేతుల ద్వారా వాడి అనుభవంలోకి రానివ్వండి.



## 2. చేరడం, గ్రహించడం మరిము చేత్తో దాన్ని కదపడంలో అభివృద్ధికి సంబంధించిన క్రియాకలాపాలు:

- మీ బాబు ఉయ్యాల దగ్గరో లేక  ఆటలగదిలోనో, వాడికి అందుబాటులో ఉండేట్టుగా మెరుస్తూ ఉండే రంగు  రంగుల అలంకరణ కాగితాలను అంటించండి.
- మీ బాబు ఉయ్యాల దగ్గర  రంగు రంగుల మరియు రకరకాల శబ్దాలు చేసే బొమ్మల్ని ఇలాస్టిక్ తాడుతో కట్టి ఉంచండి.
- ఒక పెద్ద ప్లాస్టిక్ డబ్బా తీసుకుని దీనిలో రకరకాల రంగులున్న బంతుల్ని, వివిధ ఆకారాలతో ఉండే బ్లాక్స్‌ను వేసి నింపితే అవన్నీ ఒక ఆసక్తికరమైన, స్పర్శించదగిన, శ్రవ్య ,దృశ్య, క్రియాకలాపంగా ఉంటాయి.
- మీ బాబు గదిని చిన్న-చిన్న ప్లాస్టిక్ గంటలతో, చిన్న-చిన్న కాగితాల గాలిమరలతో, బొమ్మలతో ఆకర్షణీయంగా తయారు చేసి వీటిని డోర్ కర్టెన్లు, కిటికీ రెక్కల దగ్గర వ్రేలాడదీసి, పిల్లవాడువీటి దగ్గరకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాడా, లేదా అనేది గమనించండి.



- అన్ని వయసుల పిల్లలకీ రంగు-రంగుల, వివిధ ఆకారాలతో ఉండే బెలూన్లు, బంతులు ఉత్తమమైన ఆట వస్తువులు. వీటిలో బియ్యం గింజలు గాని, పారదర్శక కాగితాల ముక్కలు గాని వేసి వాటికి రెండో వైపు నుండి వాటిపై కాంతి పడేట్టు చేస్తే అవి మరింత ఆకర్షణీయంగా కనబడతాయి.

- సైకిల్ హారన్‌ల మీద మెరుస్తూ ఉండే కార్టూన్ బొమ్మల్ని అంటించి వాటిని మరింత ఆకర్షణీయంగా చేయవచ్చును. శ్రవ్య ప్రేరణ వల్ల పిల్లలు వాటిని మోగించడం కోసమని వాటికి దగ్గరగా వెళ్ళే ప్రయత్నం చేస్తారు.


- జాలీలున్న చిన్న చిన్న సంచీల్లో గవ్వలు, నాణాలు, గంటలు, బంతులు, గోళీలు, రంగురంగుల కాగితాలు నింపి వాళ్ళకు అది అందుబాటులో ఉండేట్టుగా వ్రేలాడదీయండి.



- ఒక పెద్ద కోట్ హాంగర్ తీసుకుని దానికి రంగురంగుల కాగితాలు చుట్టండి. దానికే మెరిసేటువంటి, రంగు రంగుల, రకరకాల శబ్దాలు పుట్టించే బొమ్మలు, అంటే గంటలు, ఘంటా నాదాలు మొ॥ ఇలాస్టిక్ త్రాడుతో కట్టి వాడి ఉయ్యాల దగ్గరో, లేక గదిలో వ్రేలాడ దీయండి.




- వివిధ రకాలైన వస్తువుల ప్యాచ్‌లను కప్‌బోర్డులు, తలుపులపైనా అంటించండి. పిల్లవాడు వాటిని తాకి అనుభూతులంటే ఏమిటో తెలుసుకునేట్టుగా చేయండి.




- పిల్లవాడికి స్క్రూలు ఉండే మూతలున్న సీసాలు, గిన్నెలు ఇచ్చి వాటిని వాడు తెరుస్తున్నాడో, మూస్తున్నాడో గమనించండి.
- తలుపుల పిడులు, ట్యాప్‌లు తిప్పడం, పిల్లలకు ఇష్టమైన ఆట.
- ఇసుకతోనూ, నీళ్ళతోనూ ఆడే ఆటలు, నీళ్ళలో బట్టలు ముంచి వాటిని పిండడం వంటి అన్ని రకాల నీటి ఆటలు పిల్లలకు చాలా బాగుంటాయి.
- బ్లాకుల్ని ప్రోగు చేయడం, మరియు పడెయ్యడంలాంటివి చెప్పండి.
- ముందుకు మీ దృష్టిలో పనికిరాని క్రియాకలాపాలు అంటే, కాగితం చింపడం, మెలిపెట్టడం, మడత పెట్టడం, దాన్ని ముక్కలు ముక్కలుగా చేసి గాలిలోకి ఊదడం/ఎగరెయ్యడం వంటి క్రియాకలాపాలు చేయనివ్వండి. వీటన్నిటినీ చేయడం ద్వారా పిల్లలు ఆడుతూనే చేతి పనులు నేర్చుకుంటారు.





- ఇంట్లోని గిన్నెలు డబ్బాలు, పాత సంచీలు, బిస్కెట్ డబ్బాలు మొ॥ వాటిని బయటా లోపలా పరిశీలించనివ్వండి.
- పిల్లవాణ్ణి రంగు నీళ్ళలోనో, పెయింట్స్‌లోనో తన చేతుల్ని ముంచి, నోట్ బుక్స్‌లో ముద్ర వేయనీయండి.






పరిసరాల(పర్యావరణం) పట్ల అవగాహన




# పరిసరాల (పర్యావరణం) పట్ల అవగాహన

## ప్రస్తావన


పిల్లవాని జీవితంలోని మొదటి కొన్ని మాసాలప్పుడు అతని చుట్టూ ఉన్న వాతావరణం, అతనికి బాగా దగ్గరగా ఉండే వాతావరణం అంటే అమ్మవొడి వెచ్చదనం, అమ్మానాన్నల మెత్తటి స్పర్శ వరకే పరిమితమై ఉంటుంది. పిల్లవాడు పెరుగుతున్న కొద్దీ రకరకాల వాతావరణాల తత్వాలు, ప్రభావాలు ఎదురౌతాయి. అమ్మ సురక్షితమైన భుజాలకన్నా వేరే కూడా పిల్లవాడికి మధురమైన అనుభవం ఇవ్వగలగాలి. వాతావరణం, ధ్వని, విద్యుత్తు, అంతరిక్షం, కుటుంబంలోని, సమాజంలోని ఇతర సభ్యులు, పశువులు, పక్షులు,



ప్రకృతి మొ॥ అంతా అతనికి ఒక కొత్త వాతావరణం అందిస్తున్నాయి. దృష్టిలోపం ఉన్న పిల్లవాణ్ణి ఈ పరిసరాల పట్ల అవగాహన కలగడానికి ఎక్కువ సమయం కావలసివస్తుంది. పిల్లవాడు తనకు పరిచయం ఉన్న వాతావరణంలో అనుభవించే భద్రతని అపరిచిత వాతావరణంలో అనుభవించలేడు. అమ్మానాన్నలతోనూ, చుట్టూ ఉండే ఇతర అపరిచిత వ్యక్తులు మరియు వాతావరణంతోనూ ఒక విధమైన అనుకూలత ఏర్పరుచుకోడానికై మనం అతనికి చేయూత నివ్వాల్సి ఉంటుంది.




- పిల్లవాడికి మెత్తనివి, గట్టివి, చదునైనవి, గరుకైనవి, అంటుకునేవి, ఎండువి, తడివి మొ॥ వివిధ రకాల నిర్మాణాల్ని తాకించి, ఆ అనుభవం అతనికి కలిగేలా చేయండి. ఇవన్నీ కూడా పిల్లవాడు ఏమైనా తినేటప్పుడు, త్రాగేటప్పుడు, స్నానం చేసేటప్పుడు చేయించవచ్చును.
- పిల్లవాడికి తన చుట్టూ ఉండే పరిసరాల్లో ఉన్న చిన్న, పెద్ద వస్తువుల్లో ఆసక్తి ప్రదర్శించనివ్వండి. వాడికి పెద్ద బంతి/చిన్న బంతుల్లో ఉన్న తేడా వివరించండి.
- పిల్లవాణ్ణి తరచూ తోటలు, పార్కులకూ, ఇతర స్థలాలకు తీసుకుని వెళ్ళి, అక్కడ బాగా వినోదం కలిగించండి. ఆ అవకాశాలు అక్కడే చాలా ఉంటాయి.
- హైవే, రాజమార్గాల్లో తీసుకెళ్ళే సమయంలో పిల్లవాడికి వేగంగా వెళ్ళే వాహనాలు చూపించండి.
- అతడికి ఎత్తు ప్రదేశాల్లో, మెట్లు, ఊగేవి, జారేవి మొదలైన స్థలాల్లో అనుభవం కలగనీయండి. పిల్లవాడు తనిష్టం వచ్చినట్టు ప్రవర్తించే సర్వోత్తమ మార్గాలివే అని తెలుసుకోవాలి.
- పిల్లవాడు ఎప్పుడైనా ఏదైనా వస్తువును పడేస్తే దాన్ని వెదకి తెమ్మని చెప్పండి.
- పిల్లవాడు ఇంటిదగ్గరే ప్రతిసానీ సవ్యంగా, చక్కగా చేస్తాడు. అందుకని ఇంటి వాతావరణంలో అతడికి బాగా పరిచయం అయ్యేట్టు చూడండి.



## పరిసరాల పట్ల అవగాహనకు సంబంధించిన ప్రాధాన్యత

- ఇది పరిసరాల్ని చక్కగా తెలుసుకునేందుకు సహాయపడుతుంది.
- ఇది పిల్లవాడి చుట్టూ ఉండే వస్తువుల పేర్లు, వాటికర్థం తెలుసుకోడంలో సహాయం చేస్తుంది.
- పిల్లవాడు తన పరిసర వాతావరణంలో నిర్భయంగా ఉండటానికి తోడ్పడుతుంది.
- పిల్లవాడు తన చుట్టూ ఉన్న వస్తువులతో సంబంధం ఏర్పరచుకోడానికి, చూపించడానికి కూడా సహాయ పడుతుంది.



## పరిసరాల పట్ల అవగాహనలో మార్పుకు సంబంధించిన క్రియాకలాపాలు

- పిల్లవాణ్ణి వివిధ రకాలైన ఆటబొమ్మలతో ఆడుకోనీయండి. ఇంట్లో ఉండే ప్రతి వస్తువూ పిల్లవాడికొక ఆటవస్తువే అవుతుంది.
- పిల్లవాణ్ణి చేతుల్లో కెత్తుకుని ఆరుబయట ఆడండి. వాణ్ణి పైకీ క్రిందకీ ఎగురేయండి. ఒళ్ళోకి తీసుకుని వాణ్ణి దగ్గరగా హత్తుకోండి. చేతుల్లోకి తీసుకుని గుండ్రంగా త్రిప్పండి. పిల్లవాడికి వివిధ రకాలైన ప్రేరకాల అనుభవం కలిగించండి.
- ఉయ్యాలలు, తూగుటుయ్యాలలు, మొ॥ ఆటలాడేటప్పుడు ఎంతో ఉపయుక్తమైన క్రియా కలాపాలుగా తెలుసుకోండి. అవే పిల్లవాడికి తన చుట్టూ ఉండే ఆరుబయలు వాతావరణానికి సంబంధించి స్వయంగా తనకోసమే సంకల్పనల్ని(కాన్సెప్టు) తయారు చేస్తుంది.



అధ్యాయం
5

# దృష్టిలోపంతో బాధపడే శిశువుకోసం ఆటల సామగ్రి ఎంపిక చేసేటప్పుడు గుర్తుంచుకొనవలసిన విషయాలు



ఎన్నో రంగులున్న మ్యాజిక్ కఱ్ఱ

## 1. భద్రత

- ఆటబొమ్మల అంచులు పదునుగా(కోసుగా) ఉండకూడదు. అన్ని అంచులూ గుండ్రంగా ఉండాలి.
- పిల్లవాడు రెండు చేతుల్తోనో, ఒక్క చేత్తోనో పట్టుకొని ఆడుకునేందుకు వీలుగా ఉండే బొమ్మలనే ఎంపిక చేయండి. అలాగే అవి బటన్ అంతా చిన్నగా ఉండకూడదు. అలా ఉంటే నోట్లో పెట్టుకుని మింగేసే ప్రమాదం ఉంది.
- ఆటబొమ్మలు మెత్తని పదార్థాలు కాని వాటితో తయారైనవిగా ఉండాలి.
- బొమ్మలు బాగా బరువుగా ఉండకూడదు. అలా ఉంటే వాటితో తన్నుతానే గాయపరచుకుంటాడు.
- విద్యుత్ మొ॥ వాటికి సంబంధించిన వాటితో ఆడేటప్పుడు పిల్లవాడు మీ పర్యవేక్షణలో ఉండేట్టు చూడండి.



కొబ్బరిపీచు బొమ్మ



ఊగే బొమ్మ

## 2. ఆరోగ్యం

- ఆటబొమ్మలు, క్రీడా సామగ్రి కడగడానికి వీలైనవిగా ఉండాలి.
- బొమ్మల రంగు వాటర్ ప్రూఫ్‌గా, సామానులన్నీ దృఢంగా, చాలాకాలం మన్నేలాగా ఉండాలి.



దిష్టి పూసలు

## 3. వైవిధ్యం

- ఒకే క్రియాకలాపాన్నే కనక తరచూ చేస్తూ ఉంటే పిల్లవాడు విసుగు చెందుతాడు. కాబట్టి బొమ్మలు వివిధ పరిస్థితుల్లో, వివిధ క్రియాకలాపాల కోసం ఉపయోగపడేవిగా ఉండి, సృజనాత్మకతతో కూడా ఉన్నట్టయితే బాగుంటుంది.



తిరిగే నలుపూ తెలుపు రంగులది

## 4. ఆకర్షణ

- రెచ్చగొట్టే (బాగా ఆకర్షించే) రంగులు మరియు ఎరుపు, పసుపు వంటి షేడ్ల యొక్క ఫ్లోరోసెంట్ షేడ్స్



ఈలుతో చేసిన పంఖా

- నలుపూ తెలుపు రంగుల వంటి ఎక్కువ పరస్పర వ్యతిరేకమైనవి.
- పారదర్శకమైనా ఆటబొమ్మలు లేక పారదర్శకంకాని బొమ్మలు, అంటే అద్దాలు మరియు రిఫ్లెక్టర్లు.
- బొమ్మల్ని, గదిని కాంతితో వెలిగిపోయేట్లు చేయడం.
- పిల్లవాడి దృష్టిని ఆకర్షించేంత పెద్దవిగా బొమ్మల ఆకారాలు ఉండాలి.
- బొమ్మల్ని ప్రదర్శించేటప్పుడు ఉంచవల్సిన దూరం.
- సాధారణమైన బొమ్మలు
- మోటారు బొమ్మలు, అంటే కదిలేవి, గిరగిరా చుట్టూ తిరిగేవి.



దేశంలో తయారైనవి
పంకా

## 5. పెట్టుబడి ప్రభావం



క్రిబ్ బొమ్మ

- పిల్లలకు తక్కువ పెట్టుబడితో తయారు చేసిన, బాగా ఆకర్షించ గలిగే బొమ్మల్నే ఇవ్వండి లేదా ఇంటి దగ్గరే అవసరాన్ని బట్టి తయారు చేస్తే అవి ఎక్కువ సంఖ్యలో ఉంటాయి.

## 6. తేలికపాటివి



కార్డ్ బోర్డ్ బొమ్మ

- తేలికగా, బరువు లేకుండా ఉండే బొమ్మలంటేనే పిల్లలు ఆసక్తి చూపిస్తారు. వాటి డిజైన్ తేలికగా, ఏ మాత్రమూ జటిలంగా లేకుండా బాగా తెలిసేలా ఉండాలి.

## 7. ఆసక్తికరమైన బొమ్మలు



కాగితపు గాలిమర
(విండ్ మిల్)

- ఒకటికన్నా ఎక్కువ ఇంద్రియాలను ఆకర్షించే, ప్రేరేపించే బొమ్మల్నే పిల్లలకి ఇవ్వడానికి ప్రయత్నించండి. అంటే, అవి శ్రవణ, దృశ్య మరియు స్పర్శ ఇంద్రియాలు ప్రేరకాలై ఉండాలి.
- పిల్లవాడి ఆసక్తిని గమనించండి. అతను రంగుల, మెరుపుకి ప్రత్యేకంగా ఉన్న తయారీకి ప్రాధాన్యత ఇస్తున్నాడా లేదా అనే విషయం చూడండి.
- పిల్లవాడి క్రియాకలాపాల్లో ఆసక్తి చూపాలి. అతనిలో ఒకవేళ ఆసక్తి గనక లోపిస్తే, ఆ క్రియాకలాపాన్ని మార్చెయ్యండి.



నలుపూ తెలుపు రంగుల
గుండ్రని దార్ట్ బోర్డు



గోడకు వ్రేలాడే
కార్డు బోర్డు



మెరిసే బంతి

## 8. కార్యాత్మక క్రియాకలాపాలు(ఫంక్షనల్ ఏక్టివిటీలు)

పిల్లవాడికి ఇంట్లో రోజూ ఉపయోగించే వస్తువుల గురించిన అనుభూతి కలగనీయండి. పిల్లలకు ఇంటి వస్తువులమీదే ఎక్కువ ఆసక్తి ఉంటుంది. వారికోసమని ప్రత్యేకంగా డిజైన్ చేయబడిన వస్తువుల కంటే కూడా ఇంట్లో ప్రతినిత్యం ఉపయోగించే వస్తువుల్తో ఆడుకోడమంటే వారికి ఎంతో బాగుంటుంది. దానిలోనే వారు ఆసక్తి ప్రదర్శిస్తారు.

**పసిపిల్లవాళ్ళకి అన్నిటికన్నా ఉత్తమమైన ఆట వాళ్ళమ్మ ముఖంలోకి చూడడమే. తల్లీ బిడ్డల మధ్య నిరంతరం ఉండే సాన్నిహిత్యం వల్లనే వాళ్ళిద్దరి మధ్యా దృఢమైన సంబంధం ఏర్పడుతుంది.**

**పిల్లవాడు కొంతకాలం మీకు అనుకూలంగా స్పందించకపోయినా కూడా మీరు మీ ప్రయత్నాలు విరమించుకోకండి మీ బాబుకున్న ప్రత్యేకత కారణంగా అతన్ని అర్థం చేసుకోడానికి కొంత సమయం పడుతుంది.**

**మాటలు వినడానికి, వస్తువు గురించి తెలుసుకోడానికి మీరు చెవుల్ని, చేతుల్ని ఉపయోగించే అవకాశం అతనికివ్వండి. ఎందుకంటే, అతని కళ్ళు, అతని మెదడుకి ఎంత అవసరమో అంత మేరకే సమాచారాన్ని అందిస్తాయి.**